WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఫిబ్రవరి 18, 2024 | సంపుటి - 20 | సంచిక 158 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

19 ఏళ్లకే 'దంగల్' నటి కన్నుమూత

అనారోగ్యంతో మృతి చెందిన సుహాని భట్నాగర్

సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. అమీర్ ఖాన్ హిట్ సినిమా 'దంగల్'లో చిన్నారి బబితా ఫోగట్ పాత్ర పోషించిన బాల నటి సుహానీ భట్నాగర్ తాజాగా కన్నుమూశారు. ఈ వార్త సినీ పరిశ్రమలోని అందరినీ కలచివేసింది. సుహాని కేవలం 19 ఏళ్లకే ఈ ప్రపంచానికి వీడ్కోలు పలికింది. సుహాని గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని, ఆ అనారోగ్యం కారణంగా సుహాని శనివారం మరణించారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

భారత్‌కు చమురు తెస్తున్న నౌకపై మిసైల్ దాడి

న్యూఢిల్లీ: ఎర్రసముద్రంలో హౌతీల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఇండియాకు చమురు తీసుకొస్తున్న నౌకపై క్షిపణి దాడి చేశారు.

02

పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు

ఈసీ గ్రీన్ సిగ్నల్

ఎలక్షన్స్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి

అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్న ఎన్నికల ప్రధాన అధికారి

ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 50% పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్

త్వరలో దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. పార్లమెంట్ అలాగే ఆయా రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు రాజీవ్ కుమార్ చెప్పుకొచ్చారు.ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 50% పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. 22,685 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 300 పోలింగ్ స్టేషన్లు వికలాంగుల కోసం ఏర్పాటు చేసినట్లు రాజీవ్ కుమార్ చెప్పుకొచ్చారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి17(నినాదం న్యూస్):

వచ్చే నెలలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి మే నెలలో రిజల్ట్స్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా ఆయా పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఓ వైపు ఎన్డీఏ.. ఇంకోవైపు ఇండియా కూటమి ఎన్నికల్లో గెలుపు కోసం ప్రణాళికలు రచిస్తున్నాయి. తాజాగా దేశ రాజధాని ఢిల్లీ వేదికగా కమలనాథులు సమావేశమయ్యారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలుపొందడం కోసం ఏం చేయాలన్న తరువాయి 2లో..

రైతుల సమస్యలపై దిగొచ్చిన కేంద్రం

ఎంఎస్‌పీపై ప్యానెల్ ఏర్పాటుకు నిర్ణయం

రైతుల నిరసన నేపథ్యంలో కీలక నిర్ణయం

రైతులతో కేంద్ర మంత్రులు పలుమార్లు చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. చర్చల కోసం రైతు సంఘాల ప్రతినిదుల పేర్లను కూడా కమిటీ కొరే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి17(నినాదం న్యూస్):

పంటలకు మద్దతుధర(ఎంఎస్‌పీ)తో సహా 12 హామీలను అమలు చేయాలని, కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు రైతులు ఆందోళన చేపట్టారు. 'ఢిల్లీ ఛలో'పేరుతో మార్చ్ నిర్వహించారు. అయితే, వీరిని హర్యానా–'ఢిల్లీ సరిహద్దుల్లోనే పోలీసులు, కేంద్ర బలగాలు అడ్డుకున్నాయి. రైతుల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ రంగంలో పని చేస్తున్న ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో సహా వాటాదారులతో చర్చలు అవసరమని ప్రభుత్వం విశ్వసిస్తోంది. తరువాయి 2లో..

ముంబైలో భారీ అగ్నిప్రమాదం

9 మంది మృతి, మరో ఇద్దరికి గాయాలు

బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు

ముంబై,ఫిబ్రవరి17((నినాదం న్యూస్):

మహారాష్ట్రలోని నవీ ముంబైలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నవీ ముంబైలోని పావ్నే ఎంఐడీసీకి చెందిన గామి ఇండస్ట్రియల్ పార్క్ వెనుక ఉన్న రెండు కంపెనీల్లో మంటలు చెలరేగాయి. 9 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. స్థానికులు అగ్నిప్రమాక దళానికి ఫోన్ చేసి తెలియజేయడంతో ఫైరింజన్లు సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేశారు.

మధ్యప్రదేశ్‌లో గర్భిణిపై గ్యాంగ్ రేప్

లైంగికదాడి చేసి నిప్పటించిన క్రూరులు

మొరెనా: మధ్యప్రదేశ్ రాష్ట్రంలో దారుణం చోటు చేసుకుంది. గర్భిణి అని చూడకుండా ముగ్గురు వ్యక్తులు రాక్షసుల్లా ప్రవర్తించారు. మొరెనా జిల్లాలో 34 ఏళ్ల గర్భిణిపై క్రూరంగా అత్యాచారం చేసి, చంపేందుకు నిప్పటించారు.ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిల్లో ప్రాణాల కోసం పోరాడుతోందని పోలీసులు శనివారం తెలిపారు. 80 శాతం గాయాలైన మహిళ గ్వాలియర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తరువాయి 2లో..

టీఎస్‌పీఎస్‌సీ ఫలితాలు విడుదల

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో 547 పోస్టుల భర్తీకి 6 ఉద్యోగ ప్రకటనల కింద నిర్వహించిన పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు జనరల్ ర్యాంకు మెరిట్ జాబితాలను విడుదల చేసింది టీఎస్‌పీఎస్‌సీ.

02

రూ.3 కోట్లు

మేడారం జాతరకు కేంద్రం నిధుల కేటాయింపు

పార్టీలు మారుడే.. పవరున్నకాడికి వెళ్లుడే

పొలిటికల్ దోబూచులాట, పదవుల కోసం పాకులాట.

వారసత్వ హామీలో వంశీ, వలస ధీమాలో బోర్లకుంట

- పార్లమెంటు వ్యూహాలు, హస్తం సీటుపై ఆశలు
- ఇరువురి విధేయతపై స్పష్టత,ఇద్దరికీ టికెట్ కోత !?
- పెద్దపల్లి పార్లమెంటు కొత్త క్యాండేట్ కోసం కాంగ్రెస్ పార్టీ అన్వేషణ

బద్రి వెంకటేష్, మంచిర్యాల ప్రతినిధి(నినాదం న్యూస్):

టిఆర్ఎస్ పార్టీ నేర్పిన రాజనీతి, నేనుకున్న బట్టల్ని మార్చినట్లుగా పార్టీలు మారటం నేతలకు అలవాటుచేసింది.తాము ఓట్లేసి ఎన్నుకున్న ప్రజా ప్రతినిధికోసం చివరికి ప్రజలు సోషల్ మీడియాలో ఆ మాకీ ప్రకటనలు చేసుకునే దుస్తితి ఏర్పడింది. ఎమ్మెల్యే టికెట్ కోసం ఓపార్టీ,ఓడితే ఆపై వచ్చే ఎంపీ ఎలక్షన్ కోసం మరో పార్టీలోకి దూకటం ప్రస్తుత రాజకీయాల్లో అతి సాధారణమై పోయింది. నేతల నీతి ఎలా ఉన్నా మనకెందుకులేలని ఓట్లేయటం నేటి ఓటరుకూ అలవాటైంది. ఈ క్రమంలో ఉన్న పార్టీ ఓడితే వెంటనే గెలిచిన పార్టీలోకి మారటం, ఆ పార్టీ అధికారం కోల్పోతే పవర్ కోసం మళ్లీ మారటం కొందరు నేతలకు పరిపాటిగా మారింది. ఈ తరహా జంప్ జలానీ వ్యవస్థకు మునుపెన్నడూ లేని విధంగా టిఆర్ఎస్ పార్టీయే ఆజ్యంపోసింది. రాష్ట్రస్థాయిలో అనేకమున్నా ముఖ్యంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు అసెంబ్లీ,పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గాల్లో ఈ తరహా జంప్ జలానీల లీలలు నభూతో నభవిష్యత్తే. ఇంతకీ సదరు నియోజకవర్గాల కథాకమీమ షేంటి ? బట్టలు మార్చినట్లుగా పార్టీలు మార్చే ఆ నేతలెవరు అనే పూర్తి వివరాలు తెలియాలంటే పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంటువైపు తొంగిచూడాల్సిందే...

అభయమెవరికి ? హ్యాండెవరికి ?

పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ టికెట్ మాజీ ఎంపీ, ప్రస్తుత చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీ కి దక్కుతుందా? లేక ప్రస్తుత పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతను వరిస్తుందా అని స్థానికంగా పెద్ద ఎత్తున సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొద్ది రోజుల క్రితం వరకు గడ్డం వంశీకే పార్లమెంట్ టికెట్ దక్కుతుందని,తమ గెలుపు సైతం నల్లేరుమీదనడకే అవుతుందని గడ్డం కుటుంబీకులు,అభిమానులు గట్టి ధీమాతో ఉన్నారు. తమ పని తాము చేసుకుంటు ముందుకు సాగారు. పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ తనకే దక్కుతుందనే ధీమాతో గడ్డం వంశీ సైతం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో తన తరువాయి 2లో..

ప్రాజెక్టుల నిర్మాణంలో ఇన్స్‌పెక్షన్ కరువు

నిర్మాణం తర్వాత పరిశీలించకుండానే ప్రారంభం

- అన్నారం బ్యారేజీలోనూ లీకులు..
- కాగ్ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు
- అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- పలు ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణ

హైదరాబాద్,ఫిబ్రవరి17(నినాదం న్యూస్):

తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం, అన్నారం, మేడిగడ్డ సహా ఇతర ప్రాజెక్టులపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులు, రాష్ట్ర ప్రజలకు వివరించారు. అన్నారం బ్యారేజీలో శుక్రవారం నుంచి లీకులు మొదలయ్యాయని ఆరోపించారు మంత్రి ఉత్తమ్. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత కనీసం ఇన్స్‌పెక్షన్ కూడా లేకుండా ప్రారంభించారని మండిపడ్డారు.

02

కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జి అవసరం

సిట్టింగ్ జడ్జిని ఇవ్వాలని హైకోర్టును కోరినం

- కేంద్రం సీబీఐ విచారణ కోరితే మేమే వద్దన్నాం
- కేంద్రం విచారణ చేస్తే బీఆరెస్, బీజేపీ ఒకటవుతాయి
- అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగానికి సంబంధించి అసెంబ్లీలో శ్వేతపత్రం సమర్పించింది. శనివారం ఉదయం సభ ప్రారంభం కాగానే నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. మంత్రి తన ప్రసంగంలో మేడిగడ్డ ప్రాజెక్టుపై ఆందోళనలను ఎత్తిచూపారు. ప్రాజెక్టుల పరిస్థితిని వివరించే సంక్షిప్త వీడియోను అసెంబ్లీలో పంచుకున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో చర్చలు కొనసాగుతున్నాయని, ఎన్‌డీఎస్‌ఏ నివేదికను సభకు సమర్పించారని మంత్రి ఉత్తమ్ ఉద్ఘాటించారు.

అధికారుల బదిలీల పర్వం

రవాణా శాఖలో భారీగా బదిలీలు

తెలంగాణలో 12 మంది అడిషనల్ ఎస్పీల బదిలీ

02

కులగణనపై తలాతోక లేని తీర్మానం

కుల గణన ఎప్పటి వరకు పూర్తి చేస్తారు

విధివిధానాలను ప్రకటించండి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

సీఎం రేవంత్‌పై కవిత ఫైర్

మేము ఎవరికీ వ్యతిరేకం కాదు

02

- మేనిఫెస్టో ప్రకారమే కులగణనపై తీర్మానం
- అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నాం
- సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు?
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహం ప్రయోగం సక్సెస్

అంతరిక్ష రంగంలో ఇస్రో మరోచరిత్ర

02

భారత్‌కు చమురు తెస్తున్న నౌకపై మిసైల్ దాడి

మొదటిపేజీ తరువాయి

యెమెన్ భూభాగం నుంచే ఎంటీ పొల్యూక్స్ ఆయిల్ ట్యాంకర్‌పై మిసైల్ దాడి జరిగిందని యునైటెడ్ కింగ్డమ్ మ్యారీటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్‌ఏ జెన్సీ తెలిపింది. ఆ సమయంలో చమురు నౌక యెమెన్ తీరానికి 72 నాటికల్ మైళ్ల(133 కిలోమీటర్ల) దూరంలో ఉంది. ఈ దాడిలో నౌక స్వల్పంగా ధ్వంసమైంది. సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. దాడి జరిగిన ప్రాంతం నుంచి 3 నాటికల్ మైళ్ల దూరంలోనే ఉన్న మరో నౌకను మార్గం మళ్లించారు. ఈ నెల 28 నాటికి చమురు నౌక భారతదేశ తీరంలోని పరదీప్‌కు చేరాల్సి ఉంది. రోజుకు 3 లక్షల బారెళ్ల చమురును శుద్ధి చేయగల ఇండియన్ ఆయిల్ కంపెనీ రిఫైనరీ పరదీప్‌లో ఉంది.

మధ్యప్రదేశ్‌లో గర్భిణిపై గ్యాంగ్ రేప్

మొదటిపేజీ తరువాయి

అంబా పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న చాంద్ కాపురా గ్రామంలో శుక్రవారం ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. భర్త అత్యాచారం ఆరోపణలపై మరో మహిళతో రాజీ కుదుర్చుకునేందుకు బాధితురాలు గ్రామానికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే, మహిళ ఇంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులు బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత ముగ్గురు వ్యక్తులతో పాటు, ఆ మహిళ బాధితురాలిపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు అధికారులు వెల్లడిరచారు. మొదట ఆమెపై సామూహిక అత్యాచారం జరిపిన తర్వాత, నలుగురు కూడా ఆమెను చంపేందుకు చూశారు. అత్యాచారం ఆరోపణలతో బాధితురాలి భర్త ఇటీవల జైలు నుంచి బయటకు వచ్చారు. ఎవరైనా అతనిపై ఆరోపణలు చేశారో, ఆ మహిళతో సయోధ్య కోసం బాధిత మహిళ ప్రయత్నించిన నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు మేజిస్ట్రేట్ వద్ద తన వాంగ్మూలాన్ని నమోదు చేయగా, పోలీసులు ఆమె స్టేట్‌మెంట్‌ను ఇంకా నమోదు చేయలేదని, దర్యాప్తు జరుగుతోందని బాధితురాలి భర్త చెప్పాడు.

రైతుల సమస్యలపై దిగొచ్చిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం పంజాబ్–హర్యానా సరిహద్దులోని శంభు మరియు ఖనౌరీ పాయింట్ల వద్ద రైతులు నిరసన తెలుపుతున్నారు. అక్కడే క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. కీలక డిమాండ్ అయిన ఎంఎస్‌పికి చట్టపరమైన హామీ ఇవ్వడంపై కేంద్రం ఆర్డినెన్స్ తీసుకురావాలని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ శనివారం డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద్ రాయ్ రైతు నేతలతో మూడుసార్లు చర్చించారు. ఆదివారం నాలుగో విడత చర్చించనున్నారు.

పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి

దానిపై మేథోమదనం చేస్తున్నారు. ఇప్పటికే మోడీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమికి 400 సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఇంకోవైపు విపక్ష పార్టీలు కూడా ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. కానీ.. వారిలో ఐక్యత లోపించింది. ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్, ఆప్, సమాజ్‌వాదీ పార్టీలు కూటమిలో ఉన్న కూడా సొంతంగా బరిలోకి దిగుతున్నారు. దీంతో బీజేపీని ఎదుర్కొనేందుకు ఏర్పడ్డ కూటమి కాస్తా బలహీనపడిరది. ఇండియా కూటమిలోని అనైక్యతను క్యాష్ చేసుకునేందుకు కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాలి. ఇక కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర అంటూ దేశ వ్యాప్తంగా తిరుగుతున్నారు. ఈ యాత్ర కాంగ్రెస్‌కు ఎంత మైలేజ్ ఇస్తుందో వేచి చూడాలి.

అధికారుల బదిలీల పర్వం

హైదరాబాద్,ఫిబ్రవరి17(నినాదం న్యూస్):

తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం కొనసాగుతోంది. అయితే.. తాజాగా తెలంగాణ రవాణా శాఖలో ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధమైంది. మొదటిసారి శాఖలోని ప్రతీ అధికారి బదిలీ అయ్యేలా రవాణాశాఖ ప్రత్యేక జీవో విడుదల చేసింది. అన్ని స్థాయుల్లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్థానచలనం జరిగింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 150 మంది మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, 23 మంది రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లు, ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు బదిలీ అయ్యారు. ఇదిలా ఉంటే.. నిన్న రాష్ట్రంలో డీఎస్పీల బదిలీలు కొనసాగాయి. తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పని చేస్తోన్న 95 మంది డీఎస్పీలను బుధవారం బదిలీ చేయగా.. తాజాగా గురువారం మరో 26 మంది డీఎస్పీలను బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారం హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులను బదిలీ చేశారు. మూడేళ్లుగా ఒకేచోట పని చేస్తోన్న, సొంత జిల్లాల్లో పని చేస్తోన్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ గత డిసెంబర్‌లో ఆదేశించింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం.

తెలంగాణలో

12 మంది అడిషనల్ ఎస్పీల బదిలీ

తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 12 మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు డీజీపీ రవిగుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం.. నిజామాబాద్ అడిషనల్ డీసీపీగా ఎస్ రమేశ్, ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీగా సురేందర్ రావు, హైదరాబాద్ ట్రాఫిక్–3 అడిషనల్ డీసీపీగా రామారావు, సైబరాబాద్ క్రైమ్ అడిషనల్ డీసీపీగా శ్రీనివాసులు, మెదక్ అడిషనల్ ఎస్పీగా రెహ్మాన్, నిర్మల్ అడిషనల్ ఎస్పీగా శివకుమార్ నియమితులయ్యారు.

ప్రాజెక్టు నిర్మాణంలో ఇన్స్పెక్షన్ కరువు

మొదటిపేజీ తరువాయి

అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో అస్సలు నీరు నింపొద్దని కాగ్ రిపోర్టు ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. కాళేశ్వరం , దాని అనుసంధానంగా నిర్మించిన ప్రాజెక్టులో డిజైన్, నిర్మాణంలో లోపం ఉన్నట్లు విజిలెన్స్ రిపోర్టు బయటపెట్టిందన్నారు మంత్రి ఉత్తమ్. కాగ్ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసినా.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేక పోయారన్నారు మంత్రి ఉత్తమ్. శ్రీశైలం జలాశయాలు ఏపీకి తరలించేలా అప్పటి సీఎం కేసీఆర్ సహకరించారని ఆరోపించారు. ఆర్డీఎస్‌పై గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అక్కడి రైతులకు సాగునీరు అందడంలేదన్నారు. కృష్ణా జలాలను ఏపీకి తాకట్టు పెట్టి దక్షిణ తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీరు ఇచ్చి కాళేశ్వరం అని చెప్పారని వెల్లడిరచారు మంత్రి ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఉపయోగం ఎంతో తెలియదు కానీ..ప్రతియేటా కరెంట్ బిల్లు మాత్రం 10వేల కోట్లు ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ ప్రాజెక్టుల కోసం 84వేల కోట్ల అప్పు తెచ్చారన్నారు మంత్రి ఉత్తమ్. 'గత ప్రభుత్వం చేసిన ప్రతి రూపాయికి వచ్చే ప్రయోజనం 52 పైసలే.. కాంట్రాక్టర్లకు రూ.వేల కోట్లు లబ్ధి చేకూర్చినట్లు కాగ్ నివేదికలో చెప్పిందన్నారు మంత్రి ఉత్తమ్.

కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జి అవసరం

కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జి అవసరం ప్రాజెక్ట్ అనంతర తనిఖీలు లేకపోవడాన్ని మంత్రి ఉత్తమ్ ఎత్తి చూపారు , కాగ్ నివేదిక ఆధారంగా జవాబుదారీ చర్యలను అమలు చేస్తామని ఉద్ఘాటించారు. అయితే ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిట్టింగ్ జడ్జిని కాళేశ్వరం విచారణకు ఇవ్వాలని హైకోర్టు ను కోరామని ఆయన వెల్లడిరచారు. జడ్జి లు తక్కువ ఉన్నారు అని హైకోర్టు నుంచి రిప్లై వచ్చిందని, మళ్ళీ లేఖ రాస్తామని ఆయన పేర్కొన్నారు. మా మ్యానిఫెస్టోలో జ్యూడిషియల్ విచారణ అని స్పష్టం చేసామని, సీబీఐ విచారణ కేంద్రం చేస్తా అంటే మేము వద్దు అన్నామని ఆయన పేర్కొన్నారు. సీబీఐ ఒకటే కాదు వాళ్ళు చేయాలనుకుంటే %జుణ, జపజ% ఉందని, వాటితో విచారణ చేస్తే బీఆరెస్, బీజేపీ ఒకటవువతారు అన్న అనుమానం మాకు ఉందన్నారు. కాగ్ నివేదిక మీద కూడా విచారణ జరిపిస్తామని, గతంలో సిట్టింగ్ జడ్జి చేత పలు విచారణలు జరిగాయి, సిట్టింగ్ జడ్జి ని ఎపుడు ఇవ్వలేదు అన్న వాదనలు అవాస్తవమన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ఫెయిల్యూర్ స్కీమ్ అని, గ్రౌండ్‌లో సర్వే చేయకుండా వేల కోట్లు ఖర్చు పెట్టి స్కీమ్ స్టార్ట్ చేశారన్నారు. ఊర్లలో మిషన్ భగీరథ నీళ్లు రాక పోవడం, అవి క్లీన్ గా లేకపోవడంతో పబ్లిక్ మినరల్ వాటర్ తాగుతున్నారని, మిషన్ భగీరథ ఓపెనింగ్ పైలాన్ నా నియోజకవర్గంలో చౌటప్పల్‌లో హరీష్ ఓపెన్ చేశారన్నారు. 3 రోజుల కు ఒక సారి చౌటప్పల్ లో నీళ్లు వస్తున్నాయి అవి క్లీన్ గా ఉండటం లేదని, మునుగోడు, దేవరకొండ కు సాగు నీరు ఇవ్వాలని సీఎం కి వినతి పత్రం ఇస్తామన్నారు. దిరడి ప్రాజెక్టు కోసం ఎదుల రిజర్వాయర్ నుంచి నీళ్లు తీసుక రావడం కోసం ప్లాన్ రెడీ చేసామని, మునుగోడు, దేవరకొండ లో 3.60 లక్షల ఎకరాల కు నీళ్లు వస్తాయని ఆయన అన్నారు.

టీఎస్‌పీఎస్‌సీ ఫలితాలు విడుదల

హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో 547 పోస్టుల భర్తీకి 6 ఉద్యోగ ప్రకటనల కింద నిర్వహించిన పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు జనరల్ ర్యాంకు మెరిట్ జాబితాలను విడుదల చేసింది టీఎస్‌పీఎస్‌సీ. టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, హార్టికల్చర్ అధికారి, లైబ్రేరియన్లు, ఏఎంవీఐ, వ్యవసాయ అధికారి పోస్టుల భర్తీకి 2022లో నోటిఫికేషన్లు ఇవ్వగా.. 2023 మే, జూన్, జులై నెలల్లో కంప్యూటర్ ఆధారిత వ్రాతపరీక్షలు నిర్వహించారు. తాజాగా ఈ పరీక్షల జనరల్ ర్యాంకు జాబితాలను విడుదల చేసిన టీఎస్‌పీఎస్‌సీ.. ఫలితాల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ధృవీకరణ పత్రాల పరిశీలనకు 1:2 నిష్పత్తిలో జాబితాలు త్వరలో ప్రకటించనున్నారు. మరో వైపు గురుకుల విద్యా సంస్థల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కూడా వేగవంతమైంది. ఇప్పటికే గురుకుల డిగ్రీ కాలేజీలు, గురుకుల జూనియర్ కాలేజీల్లోని ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ ఉద్యోగాలతోపాటు గురుకుల పాఠశాలల్లో ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులను భర్తీ చేశారు. మరో 7 వేల ఉద్యోగాలకు సంబంధించిన ప్రక్రియను తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు వేగవంతం చేసింది. ఈ నెలాఖరులోగా అన్ని కేటగిరీలలో ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసేలా టీఎస్పీఎస్సీ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో డిగ్రీ కాలేజీల్లోని 793 లెక్చరర్ ఉద్యోగాలు, జూనియర్ కాలేజీల్లో 1924 జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు సంబంధించి 1:2 నిష్పత్తిలో వేర్వేరుగా ప్రాథమిక ఎంపిక జాబితాలను విడుదల చేసింది. ఈ నెల 19వ తేదీ నుంచి ధృవపత్రాల పరిశీలన, అభ్యర్థులకు డెమో పరీక్షలను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసింది.

మేడారం జాతరకు కేంద్రం నిధుల కేటాయింపు

హైదరాబాద్: ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన ఆదివాసీ జాతరైన మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటయించింది. మేడారం జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు ప్రకటించింది. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి శుక్రవారం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడిరచారు. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ. 3 కోట్ల నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. కాగా, వనదేవతలు సమ్మక్క, సారలమ్మల మేడారం జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్ల నిధులు కేటాయించింది. జాతర నిర్వహణను చూసే వివిధ శాఖలకు ఈ ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, ప్రభుత్వం మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లన్నీ చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. వివిధ కారణాల వల్ల జాతరకు వెళ్లలేని భక్తులు సైతం వనదేవతలకు మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ అవకాశం కల్పించింది. ఆన్ లైన్ ద్వారా సమ్మక్క, సారలమ్మలకు మొక్కు చెల్లించుకునే వెసులు బాటు కల్పించింది. ఇక, ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు మేడారం జాతర జరగనున్న విషయం తెలిసిందే. మేడారం జాతరకు ఇప్పటికే ములుగు సర్వం సిద్ధం కాగా.. జాతర ప్రారంభం కాకముందే వనదేవతలకు భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు.

ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహం ప్రయోగం సక్సెస్

శీహరికోట :
భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. శనివారం వాతావరణ ఉపగ్రహమైన ఇన్ శాట్–3డీఎస్ ను మోసుకెళ్లే జీఎస్ఎల్వీ–ఎఫ్ 14 ఉపగ్రహ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. తిరుపతి జిల్లాలోని శ్రీహరి కోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం సాయంత్ర ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. గతంలో ప్రయోగించిన ఇన్ శాట్–3డీ, ఇన్ శాట్–3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఈ ఇన్ శాట్–3డీఎస్ ని పంపుతున్నట్లు ఇస్రో వెల్లడిరచింది. శనివారం మరో సరికొత్త ప్రయోగానికి ఇస్రో శ్రీకారం చుట్టింది. ఇప్పటికే చంద్రయాన్ సిరీస్ లో ప్రయోగం చేసి.. చివరకు విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే సూర్యుడిపై కూడా ప్రయోగం చేసింది. అలానే తరచూ వివిధ పరిశోధనల నిమిత్తం ఇస్రో ఉపగ్రహాల ప్రయోగిస్తుంది. అలానే విదేశాలకు చెందిన ఉపగ్రహాలను కూడా మన ఇస్రో సంస్థ విజయవంతంగా ప్రయోగించింది. ఇప్పటికే విపత్తులు, వాతావరణంలో జరిగే మార్పులు, సముద్రంపై పరిశోధనలు చేసేందుకు ఇన్ శాట్ సిరీస్ లో ఉపగ్రహాలను పంపింది. తాజాగా ఇన్ శాట్–3డీఎస్ అనే మరో ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది. జీఎస్ఎల్వీ–ఎఫ్14 వాహన నౌక ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. వాతావరణం మెరుగుపర్చడానికి, భూమి, సముద్రం ఉపరితలాలను పర్యవేక్షించడానికి రూపొందించారు.ఇన్ శాట్–3డీఎస్ సుమారు 2,275 కిలోల బరువు ఉంటుంది. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లు ఉన్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికలు, భూమి, సముద్ర ఉపరితలాలపై పరిశోధన చేసి..సమాచారాన్ని పంపించనుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్ శాట్–3డీ, ఇన్ శాట్–3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేయనుంది. శనివారం సాయంత్రం 5.30 గంటలకు ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. ఈ ప్రయోగం మొదలైన 20 నిమిషాల తరువాత జియో సింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్ లో శాటి లైట్ ను ప్రవేశ పెడతారు. అనంతరం దశల వారీగా రెండు రోజుల పాటు కక్ష్యను మారుస్తారు. కాగా ఇస్రో చేపట్టిన ఇన్సాట్–3 డీఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగ కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోది ప్రోత్సాహంతోనే ఇస్రో వరుస విజయాలు సాధిస్తోంది అన్నారు. భారత శాస్త్రవేత్తలు ప్రతిభ, సామర్థ్యం పనిచేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం వారికి అనుకూలంగ లేకపోవడంతో పురోగతి సాధించలేకపోయింది అన్నారు. ప్రైవేట్ మార్గాలతో పెరుగుతున్న పెట్టుబడులే కాక అమెరిక, రష్యా వంటి దేశాలకు ఉపగ్రహాలను అందించడంతో ఆదాయం పెరుగుతుందన్నారు. 2019లో కేవలం ఒక స్పేస్ స్టార్టప్ నుంచి ఇప్పుడు 190 కంపెనీలకు పెరిగాయని పేర్కొన్నారు. దాదాపు రూ. 1000 కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఇస్రో పొందుతుందని తెలిపారు. ఇతర దేశాల శాటిలైట్లను ప్రయోగించి రూ. 4,000 కోట్లకు పైగా ఇస్రో సంపాదించినట్లు కేంద్ర మంత్రి వెల్లడిరచారు.2025లో అంతరిక్షంలోకి పంపేందుకు రోబోలు సిద్ధంగా ఉన్నాట్లు తెలిపారు.

కులగణనపై తలాతోక లేని తీర్మానం

హైదరాబాద్ : ఇటీవల కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా కులగణనను చేస్తామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై పలు అనుమానాలను లెవనెత్తుతూ బీఆర్ఎస్ పార్టీ మండిపడిరది. తాజాగా ఎమ్మెల్సీ కవిత కులగణనపై మరోసారి మీడియాతో మాట్లాడారు. తలాతోక లేని తీర్మానాన్ని ఆమోదించి కులగణనను ఏ విధంగా చేస్తారని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? ఎలా చేస్తారు ? ఏ సంస్థ ద్వారా కులగణన చేయిస్తారు ? బడ్జెట్ లో అందుకు కేటాయించిన నిధులెంతా ? కులగణన లక్ష్యాలేంటి ? అన్న అంశాలపై ప్రభుత్వం తీర్మానంలో స్పష్టత ఇవ్వలేదని ఎండగట్టారు. కులగణన తీర్మానం కంటితుడుపు చర్యగా మభ్యపెట్టే విధంగా ఉందని ధ్వజమెత్తారు. తలాతోక లేని తీర్మానం చేయడం పట్ల తాము తీవ్ర నిరసన తెలియజేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాధానం చెప్పాలని కవిత ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బీహార్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి నిధులు కేటాయించడమే కాకుండా కులగణన పూర్తి చేయడానికి నిర్ణీత గడువును విధించాయని గుర్తు చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఒకే కుటుంబ దగ్గర ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 2011లో దేశవ్యాప్తంగా చేపట్టి కులగణన వివరాలు గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా ? అని ప్రశ్నించారు. కులగణన చేసిన తర్వాత మూడేళ్ల పాటు యూపీఏ అధికారంలో ఉండిరదని అయినా ఆ నివేదికను బహిర్గతం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకుచితమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కల్వకుంట్ల కవిత సూచించారు.కాంగ్రెస్ పార్టీ బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతుండడాన్ని ఖండిస్తున్నామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

మేము ఎవరికి వ్యతిరేకం కాదు

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : మేము మాట ఇచ్చాము ఆ మాట ప్రకారం నిర్ణయం తీసుకున్నాం అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కులగణనీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు.. మేము ఎవరికి వ్యతిరేకం కాదు.. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన చెప్పారు. బడుగు బలహీన వర్గాలు సామాజిక, రాజకీయ, ఉద్యోగాల్లో ఎదగాలని మా ప్రభుత్వ ఆకాంక్ష.. మాజీ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ నిన్న బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో అనేక సార్లు సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించారు.. ఆ మాజీ మంత్రి తీర్మానంపై అనుమానం వ్యక్తం చేయడం శోచనీయం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆ మాజీ మంత్రికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 10 సంవత్సరాల్లో మీ గొంతు ఎందుకు మాట్లాడలేకపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు? మీరు ఎప్పుడైనా మీ పార్టీ ఇంటర్నల్ మీటింగ్ లో అడిగారా?.. నిన్న సలహాలు సూచనలు ఇవ్వమంటే.. ఎంత సేపు విమర్శలు చేసే ఆలోచనతో పోతున్నారు.. అనుమానాలు పక్కన పెట్టి ఇప్పటికే కుల గణన జరిపిన అయా రాష్ట్రాల నుంచి తెలుసుకోవాలి అని ఆయన చెప్పుకొచ్చారు. జనగణన సర్వే 100 శాతం ప్రయోజనం జరిగే విధంగా ముందుకు పోతాం.. నిధుల కొరత లేదు.. ఎలాంటి అనుమానం అవసరం లేదు.. మురళీదర్ రావు కమిషన్ లో విద్యార్థి దశగా ఉన్నప్పటి నుండే దీనిపై ఉద్యమించాం.. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందే వరకు మేము ఉన్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఇక, కులగణన 1931లో చేసిన తరువాత 2011లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో జరిగింది అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. సర్కార్ వచ్చి 70 రోజులు కాలేదు.. ఎవరు ఆందోళన చెందవద్దు.. సకల జనుల సర్వే రిపోర్ట్ సభ ముందుంచాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కాగా తెలంగాణ శాసనసభ శుక్రవారం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.1971 నాటి అనంతరామన్ కమిషన్, 1989 నాటి మండల్ కమిషన్ నివేదికల ఆధారంగా ఇన్నాళ్లుగా మనం బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వస్తుండగా, గత 30 ఏళ్లలో బీసీల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతి మీద సాధికారమైన లెక్కలేవీ లేవు. కనుక తాజా బీసీ గణన ఈ లోటును తీరుస్తుంది. దీనివల్ల అభివృద్ధి చెందిన బీసీ కులాలను జాబితా నుంచి తొలగించి, వెనకబడిన బీసీ కులాలకు న్యాయం చేయవచ్చు.

పార్టీలు మారుడే.. పవరున్నకాడికి వెళ్లుడే..

మొదటిపేజీ తరువాయి

దరఖాస్తు సైతం అందజేశారు. కాగా ప్రస్తుత ఎంపీ వెంకటేష్ నేత గడ్డం ఫ్యామిలీకి గట్టి షాకిచ్చారు. ఉన్న పార్టీ టిఆర్ఎస్ కు రాజీనామా చేసి హస్తం తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో అసలు ఏం జరుగుతుందని పార్టీ వర్గీయులు,ప్రజలు సందిగ్ధంలో పడ్డారు.ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్లోని ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నుండి గడ్డం వంశీ టికెట్టు ఆశించి బరిలోకి దిగారు.బెల్లంపల్లి,చెన్నూరు నియోజకవర్గాల్లో తండ్రి,పెదనాన్నలు ఎమ్మెల్యేలుగా గెలుపొందగా, ధర్మపురి,పెద్దపల్లి,గోదావరిఖని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కాకా కుటుంబీకులకు అత్యంత సన్నిహితులుగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యేలే గెలుపొందారు. ఈ పరిణామంతో గెలుపు తనను ఈజీగా వరిస్తోందని గడ్డం వంశీ భావించారు.వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయనకు గొంతులో గులకరాయి పడ్డట్టుయింది.అయితే వెంకటేష్ నేత పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ను తనకే ఇవ్వాలని కోరి మరి కాంగ్రెస్ లో చేరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన ఏ ఒక్క ఎమ్మెల్యే సైతం గెలుపొందక పోవడంతో ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ పట్ల ఉన్న వ్యతిరేకతను గమనించిన ఎంపి వెంకటేష్ నేత ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో టికెట్ దక్కించుకోవడానికే ఆ పార్టీలో చేరినట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించ

అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి, రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- వినాయక నగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మోమిన్ భాష
- పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి17(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల సర్వేకు రాష్ట్ర అసెంబ్లీ లో తీర్మానం చేసిన సందర్భంగా శనివారం సైనిక్ పురి చౌరస్తా లోని పూలే విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు, వినాయక్ నగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మోమిన్ బాషా ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోమిన్ బాషా మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం, మహిళలపై జరిగే అన్యాలను అరికట్టడంలో వారిని చైన్యవంతులుగా తీర్చిదిద్దారని ఆయన సేవలు సమాజానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల ముందుఇచ్చిన హామీని నిలబెట్టుకొని,అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అసెంబ్లీలో ఆమోదం తెలపడం ఆనందంగా ఉందని హర్షణ వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు హనుమంతు,ఆశ, భాగ్యలక్ష్మి, గౌసియా, చైతన్య, రవీందర్ గౌడ్, అంకుష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడండి

తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన సాయినాథ్ నేత

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ లో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని కుత్బుల్లాపూర్ తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్ భాజపా అధ్యక్షులు సాయినాథ్ నేత ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులు సర్వే నంబర్లను మారుస్తూ కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు. గతంలో ఇప్పుడు ఉన్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 12 లో అప్పటి కలెక్టర్ తో కలిసి హరితహారం కార్యక్రమం నిర్వహించిన స్థలాన్ని ఇప్పుడు వారి అనుచరులే కబ్జా చేసి అందులో చాయ్ దునియా అనే టీ స్టాల్ పాయింట్ ని ఏర్పాటు చేశారు. ఈ చాయి దునియా అనే స్టాల్ ని వెంటనే తొలగిం చాలనీ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలమైన సర్వే నంబర్ 329లో సహితం ఓ కన్స్ట్రక్షన్ సమస్త కి సంబంధించిన బిల్డర్ ఒకరు జిహెచ్ఎంసి డబల్ బెడ్ రూమ్ కి ఆనుకొని ఉన్న ప్రభు త్వ స్థలాన్ని కబ్జా చేసి అందులో బోరు వేయించుకొని నర్సరీ(పూల మొక్కలు) ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కబ్జాలకు పాల్పడిన వారి పై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, రాష్ట్ర యువమోర్చా కార్యదర్శులు రేవతి రెడ్డి, డివిజన్ యువమోర్చా అధ్యక్షులు నవీన్, జయప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు ... అండగా ఉంటా..

మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): అధైర్య పడవద్దని కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ఎల్లమ్మగుట్ట బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాల యంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. గణేష్ గుప్త మాట్లాడుతూ అధికారం ఉన్నదా లేదా అనేది ముఖ్యం కాదు పని చేస్తున్నారా లేదా అనేది ముఖ్యమన్నారు. గత ప్రభుత్వాలు చేయని పనిని నిజామాబాదులో ఎనలేని అభివృద్ధిని చేసి చూపిం చడం జరిగిందన్నారు. నిజామాబాదులో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.గెలుపు ఓటములు సహజమని ఇన్ని చేసిన బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తే, ఏమి చేయని కాంగ్రెస్ పార్టీని ఎందుకు తిరస్కరించకుండా ఉం టారు. కొంతమంది నాయకులు వచ్చే మున్సిపల్ ఎలక్షన్లో సీట్ల కోసం ఇతర పార్టీలో చేరడం జరి గిందన్నారు. పది సంవత్సరాలు నిజామాబాదులో ఎనలేని అభివృద్ధి చేయడం జరిగిందని, భయపడా ల్సిన అవసరం లేదని, తప్పుడు నిర్ణయాలు తీసు కుంటే అవి ఆత్మహత్యతో సమానమన్నారు.

కార్య కర్తలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని, ఎల్లప్పుడు నేను అండగా ఉంటా అని అన్నారు. పార్టీని నమ్ముకొని ఎవరైతే ఉం టారో వాళ్లకే టికెట్లు వస్తాయని వాళ్లకే పదవులు వస్తా యని, ,ప్రతి వారం వస్తా కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి సమావేశాలు ఏర్పాటు చేసుకుంటాం అని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, రవి చందర్, దండు చంద్ర శేఖర్, దారం సాయిలు, మాయావర్ సాయిరాం,దండు రాజేంద్రప్రసాద్, మీర్ మజాజ్ అలీ,నవీద్ ఇక్బాల్, ఫయాజ్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో రాణిస్తున్న యువత

శేరిలింగంపల్లి-నినాదంన్యూస్:: ఉన్నత చదువులు చదివినప్పటికి సమాజం లో తమవంతు భాద్యతలు నిర్వహించాలనే సదుద్దేశంతో ఎంతో మందికి మార్గ దర్శకంగా నిలుస్తున్నారు అక్షిత ఫౌం డేషన్ ఛైర్మెన్ సన్నీ కుమార్ రాపాక. అక్షిత ఫౌండేషన్ అనే సంస్థ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు అండగా ఉంటూ తనకు తోచి నంతలో ఉచితంగా అన్న దాన కార్యక్రమాలు,ఆర్థిక సహా యాలు, నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు ఉచితంగా బాగ్ లు, నోట్ పుస్తకాలు, షూస్, స్టేషనరీ అందజేయటం,బడికి రాని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని స్కూల్‌లో చేర్పించడం, నిరుపే దలు బట్టలు, దుప్ప ట్లు పంచటం, చలివెంద్రాలు ఏర్పాటు, అనారోగ్యంతో బాధ పడుతున్నారు. వృద్ధులను హాస్పిటల్‌లో చేర్పించటం లాంటి కార్యక్రమాలు నిర్వహించిన గొప్ప మనసును చాటుకు న్నారు. అంతే కాకుండా సమాజంలో జరిగే అవినీతిని ప్రశ్నిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న సన్నీ కుమార్ రాపాకని పలువురు ప్రశంసిస్తున్నారు.

ఐడిఓసిలోని కార్యాలయాలను

పరిశీలించిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కార్యాల యాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ముందుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం వైద్యశాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ సంక్షేమం, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, భూగర్భ జలశాఖ, జి సెక్షన్, కమర్షియల్ టాక్స్ కార్యాలయం, పే అండ్ అకౌంట్స్, ఉపాధి కల్పన శాఖ, పశుసంవర్ధకశాఖ, మైన్స్, లీగల్ అండ్ మెట్రాలజీ, రికార్డ్ రూమ్, కలెక్టర్ పరిపాలన విభాగం సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాలలో పరిశుభ్రత మరుగుదొడ్ల నిర్వహణ తీరు ఐడిఓసి పరిసరాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

మహేశ్వరం, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ సౌత్ ఈస్ట్ జోన్ ఏసిపి సత్యనారాయణ,సిఐ నరసింహ నాయక్ ఆదేశం అనుసా రంగా ఎస్సైలు సత్యనారాయణ వెంకటప్ప అన్నారు. సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శని వారం సంతోష్‌నగర్ చౌరస్తాలో వాణిజ్య వ్యాపారస్తులు డ్రైవర్లు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటిం చాలని ప్రతిజ్ఞ చేయించారు.వారు మాట్లాడుతూ.. నేను సమయానికి విధులకు హాజరై నాకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తాను. నేను ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు నేర్చుకొని వాటిని ప్రజలకు వివరించి ట్రాఫిక్ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కొరకు పాల్పడుతాను. కూడలిలో ప్రయాణికులకు కనపడే విధంగా ఉండి ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ వారికి సహాయ పడతాను మరియు ప్రజలతో మర్యాదపూర్వకముగా వ్యవహరిస్తాను. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిని గమనించి వారిపై ట్రాఫిక్ రూల్స్ ను అమలు పరచి ప్రమాదాలు జరగకుండా చూస్తాను. నిషేదాజ్ఞలు అతిక్రమించి తిరిగే వాహనాలపై, రహదారి పై పార్క్ చేసి అంతరాయం కలించే వారిపై, వ్యతిరేక దిశలో ప్రయాణించే వాహన దారులపై, ట్రిపుల్ రైడింగ్ చేసే వారిపై, ఫుట్ పాత్ ఆక్రమణదారులపై, రేసింగ్ మరియు బైక్ లపై విన్యాసాలు చేసే వారిపై, మద్యం సేవించి వాహ నాలు నడిపే వారిపై, హెల్మెట్ ధరించకుండా, సెల్ఫోన్ మాట్లాడుతూ, సీట్ బెల్ట్ లేకుండా, లైసెన్స్ లేకుండా, సరైన వయసు లేకుండా వాహనాలు నడిపై మైనర్ల పై, మరియు మితిమీరిన వేగంతో నిర్లక్ష్యం తో అవగాహన రాహిత్యంతో ప్రమాదకరముగా వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతాను. రహ దారిపై ట్రాఫిక్ అంతరాయలను తొలగించి ట్రాఫిక్ సజావుగా వెళ్లేలా చూస్తాను. రోడ్డు ప్రమాద బాదితులకు ప్రదమ చికిత్స అందించి వెంటనే ఆసుపత్రికి తరలించు టకై సహాయపడతాను. భద్రతతో కూడిన ప్రయాణానికై ఎల్లవేళలా నా విదులను సక్రమంగా నిర్వహిస్తూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్‌కు మంచి పేరు వచ్చేల కృషి చేస్తానని మనఃసాక్షిగా ప్రమాణము చేస్తున్నాను. తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు డ్రైవర్లు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

మహేశ్వరం, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): గుడిసెవాసులం దరికీ ఎక్కడ ఉన్నవారికి అక్కడనే పట్టాలు మంజూరు చేసి ఇవ్వాలని సిపిఐ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఛాయాదేవి అన్నారు. శనివారంనియోజకవర్గ సమస్యలు పరిష్కారం చేయాలని చలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేపట్టారు.నియోజకవర్గ గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి అదేవిధంగా మౌళిక సదుపాయాలు కల్పిస్తూ,భోగస్ సొసైటీలపై కఠిన చర్యలు తీసుకొని,సింగరేణికాలనీ రౌద్రీ సొసైటీ అక్రమ కట్టడాన్ని ఆపాలనీ సైదాబాద్ మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. యాకుత్ పురా నియోజకవర్గ ఐఎస్ సదన్ డివిజన్ కార్యదర్శి షేక్ మొహమ్మద్ అధ్యక్షతన హైదరా బాద్ సిపిఐ ప్రధాన కార్యదర్శి ఛాయాదేవి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, నీలం రాజశేఖర్ రెడ్డి నగర్, సరళ దేవి, ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంబంధించిన పేద ప్రజలు ప్రభుత్వ భూములలో గుడిసె వేసుకొని నివాసముంటున్నారు. నిరుపేద ప్రజలకు ఏటువంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని, వారికి ఆదర్, ఓటర్, ఐడి, రేషన్ కార్డ్, ఇతర సంబంధిత ఆధారాలు ఉన్నాయి, గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నో వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత చెప్పిన వాగ్దానాలు గుడిసెవా సుల పట్టాలు, కరెంటు మీటర్లు, ఇంటింటికి నల్ల కలెక్షన్లు, డ్రైనేజీ వ్యవస్థ,సీసీ రోడ్లు, వీధిలైట్లు, పరిశుభ్రత పరిరక్షణ లేని అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నంత పాఠశాల, గ్రంథాలయం, ఆటస్థలం ఇలా అన్ని నిర్మించి అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలను విస్మరించారు. 2007 సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి హయాంలో సింగరేణి కాలనీలో బాంబే కోటర్స్ 56 బిల్డింగులు 1792 ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు ప్రమాదంలో రాజశేఖర్ రెడ్డి మరణించడం తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్ప డడం మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడగా 10 సంవత్స రాలు కన్నెత్తి చూడలేదు, కేసిఆర్ కేటీఆర్‌కు నిరుపేదల ఉసురు తగలాలని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుభ్రత పరిరక్షణ డ్రైనేజీ వ్యవస్థ గందరగోళం ఏర్పడ్డదని, సింగరేణి కాలనీలో రౌద్రి సొసైటీ వారు అక్రమంగా నిర్మాణం చేస్తున్నారు. ఆక్ర మణ నిర్మాణాన్ని ఆపివేయాలని ప్రభుత్వం నిరుపేద ప్రజలను ఆదుకోవాలనన్నారు.కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య ప్రదానకార్యదర్శి.అంజయ్య నాయక్, సీపిఐ హైదరాబాద్ నగర సహాయ కార్యదర్శి కమటం.యాదగిరి,సీపిఐ సీనియర్ నాయకులు ఆర్.శంకర్ నాయక్,సీపిఐ హైదరాబాద్ ఎక్స్ క్యూటివ్ మెంబర్ యన్. చంద్రమోహన్, సీపిఐ నాయకులు అమీన,రూప్సింగ్,అంజయ్య, వర్క్.దశరథ్ నాయక్ నర్సింగ్ ,రాజు,పాండు,విక్రమ్, సద్దాం,వంశీ,చందు నాయక్,కేస్య నాయక్,దశరథ్నాయక్, రేణుక,విజయ్,ముత్యాలీ, నాగరాజ్, చంద్రయ్య,వెంకటేష్,యాదయ్య,భారతి,కమిళీ,మహబూబ్, జబ్బార్,లతీప్,కార్తిక్,గురుమూర్తీ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
డిఎంఆర్ఎల్ క్రాస్ రోడ్స్ బ్రాంచ్ (15921), డిఎంఆర్ఎల్ క్రాస్ రోడ్స్ బ్రాంచ్, ఇ.నెం. 1-5-266, ప్లాట్ నెం. 32, సర్వే నెం. 77, మారుతీ నగర్, డిఎంఆర్ఎల్ క్రాస్ రోడ్స్, హైదరాబాద్-500059, తెలంగాణ, మొబైల్: +91-93216-15921

(రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిఎంఆర్ఎల్ క్రాస్ రోడ్స్ బ్రాంచ్ (శ్రీ సాయి విజ్ఞ టవర్స్, సోచమ్ముగడ్డ, హైదరాబాద్-500058)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 21.11.2023** ప్రకారము రుణగ్రహీతైన **శ్రీ ఎంపల్ల మహిపాల్ రెడ్డి & మిస్ ఎంపల్ల అపర్ణ** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 34,13,537.45 (రూపాయలు ముప్పై నాలుగు లక్షల పదమూడు వేల ఐదు వందల ముప్పై ఏడు మరియు పైసలు నలభై ఐదు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **14 ఫిబ్రవరి, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిఎంఆర్ఎల్ క్రాస్ రోడ్స్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 34,92,061.45** మరియు దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, గడ్డిఅన్నారం సర్కిల్ క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, గడ్డిఅన్నారం గ్రా॥, పి & టి కాలనీ, సాహితీనగర్‌లో గల సర్వే నెం. 258/4, 259 మరియు 260లో గల 186 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 155.5 చ॥మీ॥ల విస్తీర్ణం గల, ప్లాట్ నెం. 3/ఎలో నిర్మించబడిన నివాస గృహము 1260 చ॥అ॥ల మొత్తం ప్లింత్ ఏరియా కలిగియున్న గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిపి, మున్సిపల్ నెం. 11-127 గల ఇల్లు-భవనం మరియు భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇళ్ళు (శ్రీ హకీం సత్తయ్యకు చెందిన భూమి), **దక్షిణం:** ప్లాట్ నెం. 4లో పొరుగువారి ఇళ్ళు, **తూర్పు:** పొరుగువారి ఇళ్ళు, **పడమర:** ప్లాట్ నెం. 3లో పొరుగువారి ఇళ్ళు.

తేది: 14.02.2024, ప్రదేశం: హైదరాబాద్, సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
సర్వే ఆఫ్ ఇండియా బ్రాంచ్,
చిరునామా: ఉప్పల్ క్రాస్ రోడ్, ఉప్పల్, సర్వే ఆఫ్ ఇండియా కాంప్లెక్స్,
ఫోన్ నెం. 9391485118. మెయిల్ ఐడి: ubin0563871@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ ఇండియా (ఉప్పల్ క్రాస్ రోడ్, ఉప్పల్, సర్వే ఆఫ్ ఇండియా కాంప్లెక్స్, హైదరాబాద్)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 23.11.2023** ప్రకారము రుణగ్రహీతైన **శ్రీ బాతోతు భోజ** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 48,12,587.32 (రూపాయలు నలభై ఎనిమిది లక్షల పన్నెండు వేల ఐదు వందల ఎనభై ఏడు మరియు పైసలు ముప్పై రెండు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **16 ఫిబ్రవరి, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 48,15,340.32** మరియు దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ క్రింద, బోడుప్పల్ గ్రా॥ వద్ద సర్వే నెం. 86లో గల 266.6 చ॥గ॥లు లేదా 224 చ॥మీ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 114 మొత్తము స్థలము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 113, **దక్షిణం:** ప్లాట్ నెం. 115, **తూర్పు:** 25' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 123.

తేది: 16.02.2024, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank
భారత సరకార్ కా ఉద్యమ్ Syndicate
డిపిడిఓ బ్రాంచ్ (13051)
మాసబ్ ట్యాంక్, హైదరాబాద్

లాకర్ల బ్రేక్ ఓపెన్ కొరకు బహిరంగ నోటీసు

ఈ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా క్రింద తెలియజేసిన పేరుగల వ్యక్తీలు క్రింద తెలియజేసిన **కెనరా బ్యాంక్** యొక్క శాఖలలో (ఇ-సిండికేట్ బ్యాంక్ శాఖలతో కలిపి) సేఫ్ డిపాజిట్ లాకర్ల సదుపాయాలను పొందియున్నారు. సంబంధిత బ్రాంచ్‌లు లాకర్లు అద్దెకు తీసుకున్న /LOA వారికి వ్యక్తిగతంగా లేఖలు మరియు నోటీసులను బ్రాంచ్ వద్ద చివరగా అందుబాటులో ఉన్న చిరునామాలకు పంపియున్నారు. నోటీసులు పంపినప్పటికీ లాకరు అద్దెకు తీసుకున్నవారు/LOAలు బ్రాంచ్‌ని సంప్రదించడముగాని లేదా బ్యాంకుకు చెల్లించవలసిన అద్దె బకాయిలుగాని చెల్లించలేదు.
క్రింద తెలియజేసిన లాకరు అద్దెదారులు లేదా వారి న్యాయవారసులకు ఇదే చివరి నోటీసుగా కోరడమైనది మరియు వారిని సంబంధిత బ్రాంచ్‌ని అవసరమైన డాక్యుమెంట్లతో సంప్రదించవలసిందిగాను మరియు అద్దె బకాయిలను ఈ నోటీసు ప్రచురించిన **30 రోజులలోపుగా** చెల్లించమని కోరడమైనది. చెల్లించడములో విఫలమైన యెడల వారి యొక్క లాకర్లను ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారము లేకుండా లాకర్ల అద్దెదారులు, న్యాయప్రతినిధులు, వారసుల యొక్క పూర్తి బాధ్యత మరియు ఖర్చులపై లాకర్లు బ్యాంక్ వారిచే ఓపెన్ చేయబడును.

క్ర. సం.	బ్రాంచ్ పేరు/సంప్రదించు నెం.	లాకరు నెం.	లాకరు అద్దె బకాయిలు	లాకరు అద్దెదారు పేరు & చిరునామా
1	డిపిడిఓ మాసబ్ ట్యాంక్ హైదరాబాద్/7382932220	350	31,955.00	**మహ్మద్ అథర్ నజ్ముద్దీన్,** ఇ.నెం. 13-6-437/7/2/బి, బహదూర్ యార్ జంగ్ కాలనీ, పద్మనాభ నగర్ దగ్గర, ఖాదర్ బాగ్, హైదరాబాద్-500008.
2	డిపిడిఓ మాసబ్ ట్యాంక్ హైదరాబాద్/7382932220	433	17,700.00	**దా. తయిబ షాహిత్ మహమ్మద్,** ఇ.నెం. 10-2-289/24, శాంతి నగర్, హైదరాబాద్-500028.
3	డిపిడిఓ మాసబ్ ట్యాంక్ హైదరాబాద్/7382932220	2030	15,694.92	**సైద ఫాతిమున్నీసా, కేరాఫ్ ఎస్.జి. ఖాద్రి,** 10-1-123 ఎ/3, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500028.
4	డిపిడిఓ మాసబ్ ట్యాంక్ హైదరాబాద్/7382932220	432	17,695.23	**మహమ్మద్ అజాం,** ఇ.నెం. 19-4-340/57/బి, మహ్మాద్ నగర్ కాలనీ, బహదూర్‌పుర, హైదరాబాద్

తేది: 17.02.2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

క్రోమ్ సిలికాన్ లిమిటెడ్
(పూర్వపు విజిసి ఫెర్రో అల్లాయిస్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-2-913/914, 3వ అంతస్తు, ప్రాగ్రెసివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
CIN: L27101TG1981PLC003223, Website:

కరిగిపోతున్న యువతరం విదేశీ కలలు!

సంపాదకీయం

మెరికా, కెనడా, బ్రిటన్ వంటి దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు, నూతన విధానాలు భారతీయ విద్యార్థులకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోధనా రుసుములతోపాటు ఇతర ఫీజులు ఇబ్బడిముబ్బడిగా పెరటంతో పాటు ..భారతీయుల పట్ల పెరుగుతున్న వివక్ష కూడా ఇందుకు కారణాలే. ముఖ్యంగా అమెరిక, కెనడాల్లో భారతీయులపై దాడులు పెరిగాయి. ఇటీవల నెలరోజుల వ్యవధిలోనే అమెరికాలో ఏడుగురు భారతీయులు దుర్మరణం పాలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక, 2018 నుంచి 403 భారతీయ విద్యార్థులు విదేశాల్లో చనిపోగా.. 91 మరణాలు కెనడాలోనే సంభవించాయి. అయినప్పటికీ 2024లో 18లక్షల మంది భారతీయ విద్యార్థులు చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్తారని అంచనా. వీరిలో అత్యధికుల గమ్యస్థానాలు కెనడా, అమెరికాలే. ఇటీవల అమెరికా టెక్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు అడుగంటిపోయాయి. జీత భత్యాలు మునుపటి మాదిరిగా లేవు. డాలర్ కలలతో అమెరికాకు రావద్దని అక్కడి మన భారతీయులు సలహా ఇస్తున్నారు. అయినా సరే, అమెరికాకు వెళ్లటం ఆగడంలేదు. 2022-23లో 2,68,932 మంది భారతీయులు చదువుల కోసం అమెరికా వెళ్ళారని ఓపెన్ డోర్స్-2023 నివేదిక వెల్లడించింది. ఈ సంఖ్య అంతకుముందు సంవత్సరంకన్నా 36శాతం ఎక్కువ. అమెరికాలో సుమారు 10లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉంటే, వారిలో 25శాతం భారతీయులే. 2022 చివరి నాటికి కెనడాలోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 40శాతం ఇండియన్లు ఉండగా, వారిలో 45శాతం పంజాబీ విద్యార్థులే. అయితే, 2023లో కెనడాకు వెళ్ళే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 2024లో ఈ తగ్గుదల 41శాతం వరకు ఉండవచ్చని అంచనా. ఆర్థిక, రాజకీయ కారణాలే ఇందుకు ప్రధానంగా దారితీస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. ఖలిస్థానీ తీవ్రవాది నిజ్జర్ హత్యతో ఇండియా-కెనడా సంబంధాలు ఒత్తిడికి గురయ్యాయి. భారత్ డిమాండ్‌తో చాలామంది కెనడా దౌత్య సిబ్బంది స్వదేశానికి తిరిగి వెళ్ళిపోయారు. దాంతో కెనడాకు వెళ్ళగోరే విద్యార్థులు, ఇతరుల వీసాలను పరిశీలించి పరిష్కరించే సిబ్బంది తగ్గిపోయారు. మరోవైపు ద్రవ్యోల్బణం వల్ల కెనడాలో బోధనా రుసుములు, ప్రయాణ ఖర్చులు బాగా పెరిగాయి. ఇళ్ల అద్దెలు, నిత్యావసర సరకులు, వైద్యసేవలు ఖరీదైపోయాయి. ఉద్యోగాల కొరతా పీడిస్తోంది. కెనడాలో దాదాపు 3,48,000 ఇళ్ల కొరత ఉందని అక్కడి ప్రభుత్వమే వెల్లడించింది. కెనడాలో చదవాలనుకొనే విద్యార్థులు జీవన వ్యయం కోసం బ్యాంకు ఖాతాలో జమచేయాల్సిన ధనాన్ని కెనడా సర్కారు ఆరు లక్షల రూపాయల నుంచి రూ.12లక్షలకు పెంచింది. ఇంత డబ్బు పోసినా అక్కడి కాలేజీలు, యూనివర్సిటీల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవని విద్యార్థులు వాపోతున్నారు. అంతర్జాతీయ విద్యార్థుల ప్రవాహాన్ని సొమ్ము చేసుకోవడానికి కెనడాలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కొన్నింటిని కేవలం భారతీయుల కోసమే ప్రారంభించారంటే అతిశయోక్తి కాదు! చాలా విద్యాసంస్థలకు సరైన భవనాలు, తరగతి గదులు లేవు. దాంతో కెనడా వచ్చిన విద్యార్థులకు ఆన్‌లైన్, సినీప్లెక్స్‌లలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈమాత్రం దానికి కెనడా వెళ్ళాలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. జీవన ఖర్చుల కోసం తమ పిల్లలు రోజూ గంటల తరబడి పాక్షిక ఉద్యోగాలు, దూరాభారాలకు ప్రయాణాలు చేయాల్సి వస్తోందని... దాంతో వారికి చదువుకోవడానికి తగిన సమయం ఉండటం లేదని మధనపడుతున్నారు. ఎంతో కష్టపడి చదివినా కెనడాలో సరైన ఉద్యోగాలు దొరకడంలేదని విద్యార్థులు బాధపడుతున్నారు. కెనడాలో శాశ్వత నివాస హోదా పొందినవారు సైతం ఆ దేశాన్ని వదిలి వెళ్ళిపోతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. 1982-2017 మధ్య కెనడాకు వలస వచ్చినవారిలో 17.5శాతం దేశాన్ని విడిచి వెళ్ళిపోయారని ప్రభుత్వ సంస్థ 'స్టాటిస్టిక్స్ కెనడా' వెల్లడించింది. ఇక అమెరికా తరువాత భారతీయులను అధికంగా ఆకర్షించే దేశం బ్రిటన్‌లో కూడా పరిస్థితి విదేశీ విద్యార్థులకు ఏమాత్రం అనుకూలంగా లేదు. దాంతో యూకేకు వెళ్లటానికి భారతీయులు ప్రస్తుతం ఆసక్తి కనబర్చటం లేదు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల అడ్మిషన్స్ సర్వీస్ (యూసీఏఎస్) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. బ్రిటన్‌కు ఉన్నత చదువుల కోసం వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 0.7 శాతం పెరిగినా.. కేవలం ఇండియా, నైజీరియా నుంచి వెళ్లే విద్యార్థుల సంఖ్య మాత్రం తగ్గుముఖం పట్టిందని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. త ఏడాదితో పోలిస్తే భారత్ నుంచి వచ్చే దరఖాస్తుల్లో 4 శాతం తగ్గుముఖం కనిపించింది. నైజీరియా నుంచి వచ్చే దరఖాస్తుల్లో 46 శాతం తగ్గుదల నమోదైంది. పోస్ట్ స్టడీ వర్క్ వీసాపై ఆంక్షలు, విద్యార్థులు తమ వెంట కుటుంబసభ్యులను తీసుకురావడంపై ప్రభుత్వం నియంత్రణ విధించడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో భారతీయ విద్యార్థులు విదేశాలకు వెళ్లి స్థిరపడాలనే ఆలోచనలను పునః ఆలోచించుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది.

ప్రజల గుండెల్లో నిలిచిన నేత కేసిఆర్

కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఆనాడు తెలంగాణ ఉద్యమంలో కానీ పరిపాలనా దక్షుడిగా, నేడు ప్రతిపక్ష నాయకుడిగా నిరంతరము ప్రజా శ్రేయస్సుకై పని చేస్తూ ప్రజల నాయకుడిగా పేరు పొందాడు. కేసిఆర్ పట్టుదల దీక్షతో పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా తెలంగాణ సాధించుకోవడం జరిగింది. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి పతంలో ముందుకు తీసుకుపోతూ దేశంలోనే ఒక బంగారు తునకగా పెట్టాలని భావించి రాత్రంబవళ్లు ప్రజా సంక్షేమం తపించి పదేళ్ళ కాలంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపాడు. తెలంగాణ ఖ్యాతి ప్రపంచ నలుమూలల నిలిపాడు. నేడు తెలంగాణ సుభిక్షముగా ఉంది అంటే కేసిఆర్ చూపిన చోరవ అని చెప్పవచ్చు. తెలంగాణ ప్రజలు కేసిఆర్ ని ఓడించలేదు కేసిఆర్ ని నిత్యము వ్యతిరేకించే నాయకులకు కేసిఆర్ విలువ తెలియలని చిన్న మార్పు ఇచ్చారు రాన్నున పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికలలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతారు. తెలంగాణలో కేసిఆర్ లేని అభివృద్ధి లేదు ఎందుకంటే కేసిఆర్ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు మాత్రమే కాదు తెలంగాణ అభివృద్ధిలో కేసిఆర్ ఉన్నాడు. తెలంగాణలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు కేసిఆర్ సంక్షేమం అందని ఇల్లు లేదు అందుకే కేసిఆర్ కు ప్రజలకు విడదీయరాని బంధం ఉంది. కేసిఆర్ ప్రజల నుండి పుట్టిన నాయకుడు కేసిఆర్ కు పదవులు ముఖ్యం కాదు ప్రజా ప్రయోజనాలు ముఖ్యం తెలంగాణ ఉద్యమంలో పదవులు, ప్రాణాలు సైతం పనంగా పెట్టి కొట్లాడిండు తెలంగాణ ఉన్న అన్ని రోజులు కేసిఆర్ పేరు ప్రజల గుండెలో మారుమోగుతూ ఉంటుంది. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు నమ్మి మోసపోయారు తెలంగాణ ప్రజలు నిత్యము తపించే నాయకుడు దేశంలో పేరు ఎరిగిన నేత కేసిఆర్ రాజకీయ వ్యూహాలు అంతుచిక్కనివి కేసిఆర్ ఒక అంశంపై దృష్టి సాధిస్తే గంటలు తరబడి విశ్లేషించి పూర్వాపరాలు తెలుసుకుని తిరిగి పూర్తి అవగాహనతో మాట్లాడే నాయకుడు కేసిఆర్ పలు భాషాలలో అనార్గాలగా మాట్లాడే ప్రావీణ్యం ఉంది. తెలంగాణలో ఎక్కడ ఏ నది ఉంది ఏ జిల్లా దేనికి ప్రత్యేకం. ఏ ప్రాంతంలో ఏ పంటలు పండుతాయి, తెలంగాణలో వాటర్ స్టోరేజ్ ఎంత, ఎన్ని ఎకరాలు సాగు అవుతున్నాయి, ఎక్కడ ఖనిజ సంపద ఉంది, ఎక్కడ ఏ ఫ్యాక్టరి ఉంది, ఎంత మందికి లబ్ధి చేకూరుతుంది, తెలంగాణలో ప్రతి అణువు అణువు అధ్యయనం చేసి తెలంగాణపై పూర్తి అవగాహన ఉన్న నేత కేసిఆర్. తెలంగాణ ముందు తరాలకు ధన, పసిడి పంటలు, పశు సంపదతో తెలంగాణ ధన రాసులతో ప్రవిడ విల్లుతూ తెలంగాణ రైతాంగం దేశానికే ఆదర్శంగా నిలువాలని రైతు సంక్షేమానికి కృషి చేసిన మట్టి మనిషి కేసిఆర్. తెలంగాణలో ప్రతి వర్గం రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని సబండ జాతుల వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాజకీయంగా మహిళలను ప్రోత్సాహిత్సు వారికి యాభై శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించడము జరిగింది. గిరిజన సోదరులకు ఆరు నుండి పది రిజర్వేషన్ కల్పించడము జరిగింది అదే విధంగా తాండలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ స్థానిక యువతకు తొంభై ఐదు శాతం రిజర్వేషన్ కల్పించారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ ఉన్నత విద్య అందాలని ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ని ఏర్పాటు చేయడం జరిగింది. పేద ప్రజల ఆరోగ్యానికై బస్తీ దావఖనాలు ఏర్పాటు చేసి సర్కార్ దావఖనలలో సకల వసతులతో వైద్య సేవలు అందించారు, ఎల్ ఓ సీ, సీఎం రిలిఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిచి పేద ప్రజానీకానికి ఆపద్బాంధవుడిగా నిలిచాడు కేసిఆర్. సంపూర్ణ అక్షరాస్యతకై గురుకులాలు ఏర్పాటు చేసి బడులకు నూతన హంగులతో పాఠశాలల రూపు రేఖలు మార్చడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు సన్నబియ్యం బువ్వ పెట్టి కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడం జరిగింది. పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రాన్ని ముప్పై మూడు జిల్లాలుగా విభజించి నూతన కలెక్టరేట్ భవనాలు నిర్మించిన నూతన సచివాలయలని నిర్మించారు. వెనుకబడిన వర్గాల మొదలు ఉన్నత వర్గాలలో పేద పిల్లలకు విదేశి విద్యకై ఆర్థిక సహాయం చేసిండు కేసిఆర్ సార్ ఇక్కడ ఉన్న యువతకు టీ హ?బ్ ద్వారా ఉద్యోగాలు కల్పించి, ఎస్సీ, ఎస్సీ, బీసీ మైనారిటీ యువతి, యువకులకు ఉద్యోగా ఉపాధి అవకాశాలు కల్పించారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతభత్యాలు పెంచి పెద్ద అన్న అయ్యాడు కల్వకుంట్ల చంద్రశేఖరుడు. పుట్టిన పసివాడి మొదలు వృద్ధుల దాకా వారి ముఖాలలో చిరునవ్వు చూడాలని సంక్షేమ ఫలాలు అందించారు పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి, షాది మూబారక్ ఇచ్చి మేనమామ అయిండు ముసలవ్వలకు ఫించను ఇచ్చి ఇంటికి పెద్ద కొడుకు అయిండు, రైతులకు ఇరవై నాలుగు గంటల కరెంట్ ఇచ్చి రైతుబంధు, రైతు బీమాతో రైతుకు బాసటగా నిలిచిండు. గ్రామాలను, మున్సిపాలిటీలను సర్వ సుందరంగా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో అవార్డు,రివార్డ్ లతో సత్కారాలు పొందింది రాష్ట్ర ప్రభుత్వం, మిషన్ కాకతీయతో కుంటలు చెరువులు నిండు కుండల తలపిస్తూ చేపలతో మత్స్యకారులకు జీవనోపాధి లభించింది. తెలంగాణ మరో కోన సీమలా దర్శనము ఇచ్చింది, కేసిఆర్ హయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి ఉచిత తాగు నీరు అందించిన ఘనత కేసిఆర్ ది. ఇలా కేసిఆర్ చేసిన సంక్షేమం చెపుతూ పోతే ఒడవనిది అందుకే కేసిఆర్ లేనిదే తెలంగాణ లేదు కేసిఆర్ సార్ పాలనా కోసమై మళ్లీ ఎదురు చూస్తున్నారు తెలంగాణ ప్రజలు.

-మిద్దె సురేష్
కవి, వ్యాసకర్త
9701209355

చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా గత రెండు రోజుల క్రితం బి మల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత ను బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చాంబర్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రజలకు పారదర్శకత పాలన అందించడానికి సహకరించాలని చైర్మన్ కమిషనర్ కోరారు.మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్,కౌన్సిలర్ లు బుక్యా రాము నాయక్,నీలి కృష్ణ,మాటూరు మధు,కొమ్ముల సురేష్ నాయకులు సూరం బానేష్,కేంశెట్టి శ్రీనివాస్,ఎనగందుల వెంకటేష్ పాల్గొన్నారు.

'ఆత్మహత్యల' రహిత
భారత్‌ను నిర్మిద్దాం

మనిషి "జీవితంలో "అనుకున్న లక్ష్యాన్ని చేరుకోక పోవడం వల్ల తీవ్రఒత్తిడికి లోనై" ఆత్మహత్యలకు" పాల్పడటం ప్రపంచ మానవాళికి జటిల సామాజిక ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది . "ప్రపంచ ఆరోగ్య సంస్థ" లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సగటున 7లక్షల మంది "ఆత్మహత్యలు" చేసుకుంటున్నారు. ఇందులో 15 నుండి 29 ఏళ్ల మధ్య వయసు వారు ఉన్నట్లు తేలింది. వారి మరణాలకు రోడ్డు ప్రమాదాల తర్వాత రెండో ప్రధాన కారణం ఆత్మహత్యలే అని అనేక అధ్యయనాల్లో తేలింది. చనిపోయే ముందు "ఒక క్షణం వాళ్ళ కుటుంబ సభ్యుల గురించి ఆలోచిస్తే" పరిస్థితి మరో రకంగా వుండేది అని అంచనాలు తెలుపుతున్నాయి. ఆత్మహత్యల వల్లపెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలు తీవ్ర ఆర్థిక 'సామాజిక 'సమస్యలతో కూరుకు పోయి ఆర్థికంగా కునారిల్లుతున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు పెరుగుతున్నాయి .చిన్న కారణాలకే తమ ఉసురు తీసుకుంటున్నారు.(ఆత్మహత్య చేసుకుంటున్నారు) "ప్రపంచ ఆరోగ్య సంస్థ" నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా యేటా 7 లక్షల మంది కి పైగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇందులో 77 శాతం కేసులు తక్కువ మధ్యఆదాయ దేశాలలో నమోదు అవుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.వ్యవసాయ రంగములో సంభవిస్తున్న అతివృష్టి అనావృష్టి పంటలకు పురుగు తగలడం ముఖ్యంగా పత్తి రైతులు ఆశించిన దిగుబడి రాక పంట నష్టము భరించలేక తాము పండించిన పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధరలు లభించక పోవడం వల్ల పురుగుమందులు తాగి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు నియంత్రించవచ్చని "డబ్ల్యూటీవో" చెబుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏట సెప్టెంబర్ 10 తేదీన ఆత్మహత్యలనివారణ మీద అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించి ఆత్మహత్య రహిత సమాజ స్థాపనకు ప్రపంచ వ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు సామాజిక సంస్థలు పౌరసమాజం వైద్యులు ఆరోగ్య శాఖ సమిష్టిగా ఆత్మహత్యాల నివారణకు పలు అవగాహన చైతన్య సదస్సులు నిర్వహిస్తుంది.

యువతలో నిరాశ నిస్పృహలు

యువతలో పేరుకుపోయిన నిరాశ నిస్పృహలు 'నిరుద్యోగం 'ఒత్తిడి వల్ల మానసిక ఆరోగ్యం క్షీణించి అనారోగ్య సమస్యలను తట్టుకోలేక ,"ఆత్మహత్యలకు' పాల్పడే శాతం ఎక్కువైంది. రైతులు' చేనేత కార్మికులు' నిరుద్యోగులు ' పరిశ్రమలు మూతపడడం వల్ల ఉపాధి కోల్పోయిన కార్మికులు' పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. "'ఆత్మహత్యలు చేసుకునేవాల్లలో యువకులే ఎక్కువ శాతం ఉంటున్నారు 15 నుండి 29 సంవత్సరాల వయసుగల వారు ఎక్కువ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు" .దీనికి కారణం ప్రేమవిఫలం కావడం . పెద్దలు మందలించారని .ఈ పని చేస్తుంటే మరికొందరు పని భారం పెరిగిందని. ఉద్యోగం రాలేదని .పరీక్షల్లో ఫేలయ్యామని పరువు పోయిందని ఇలా రకరకాల కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. "డిప్రెషన్ మెంటల్" బ్యాలెన్స్" కోల్పోవడం." ఆర్థిక సమస్యలు' కుటుంబ కలహాలు పిల్లలశక్తి సామర్థ్యాలు గుర్తించకుండా వారిని తీవ్ర ఒత్తిడికి గురి చేయడం. టీవీ సోషల్ మీడియా ప్రభావం సమస్య వచ్చినప్పుడు ఎదుర్కొలేని బలహీన మనస్తత్వం' అత్తింటి వేధింపులు గృహహింస ' వరకట్నం 'ఒత్తిడులు 'చదువుల భారం ర్యాంకుల కోసం ఒత్తిడి "అనుమానాలు'ఈర్ష్య ద్వేషాలు 'అహం ' అవమానాలు బంధుత్వంలో వస్తున్న విభేదాలు. అప్పుల బాధలు 'సమాజములో సూటి పోటి మాటలు 'వెకిలి చేష్టలు భరించలేకపోవడం .ఆత్మీయులు దూరం కావడం. వారిని కోల్పోవడం ఇలాంటి పరిస్థితులు పలువురిని ఆత్మహత్యలకు పురికొలుపు తున్నాయి .అన్ని వయసుల వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తం గా పురుషులలోనే ఆత్మహత్యలు రేటు ఎక్కువుంది

జీవితం పై" ఆశ"పునరుద్ధరణ

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆత్మహత్యలు నివారించడానికి అంతర్జాతీయ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్ సంస్థ వరల్డ్ ఫెడరేషన్ ఫర్ మెంటల్ హెల్త్ తో కలిసి పనిచేస్తుంది ."కోవిడ్ మహమ్మారి" కారణంగాఏర్పడిన ఆర్థిక సామాజిక పరిస్థితులు మానసిక అనారోగ్యం ఒత్తిడి మానవాళినిపీడిస్తోంది .మానసిక అనారోగ్యం వల్ల కలిగే ఇబ్బందులను అధిగమించడానికి "కనెక్ట్ కమ్యూనికేట్ మరియు సంరక్షణ "ద్వారా జీవితము పై ఆశను పునరుద్ధరించడం అనే ఆశయంతో పనిచేస్తుంది.గత రెండు సంవత్సరాలుగా %ఔనూ% తో కలిసి " ఆత్మహత్యలను నివారించడానికి కలిసి పనిచేదం"కోవిడ్" కారణంగా పెరుగుతున్న ఆత్మహత్యల నివారణ ఆవశ్యకతపెరిగింది.

ఆత్మహత్యల నివారణ పై అవగాహన

ఆత్మహత్యలు ప్రజారోగ్య సమస్యగా పరిణమించి సమాజానికి సవాల్ గా నిలవడం శోచనీయం . ఆత్మహత్యల మీద చర్చజరగాలిలి 1)ఆత్మహత్యల గురించి సమాజములో బహిరంగ చర్చ లేకపోవడంవల్ల ఆత్మహత్యల నివారణ లోఆశించిన ఫలితాలు రావడం లేదని పలు ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి.
2)ఆత్మహత్యలు చేసుకునే వారి ప్రవర్తన పసిగట్టడం వారిని గుర్తించడం వల్ల ఆత్మహత్యలను నివారించవచ్చును.3) ఆత్మనిర్భరత మీదఅవగాన కలిగించడం. మానసిక ఆరోగ్య అక్షరాస్యతను విస్తరించే కార్యాచరణతో మనోబలాన్ని పెంపొం దించే సామాజిక సాంస్కృతిక వాతావరణాన్ని సృష్టించడానికి ప్రభుత్వం పౌరసమాజం పూనుకోవాలి .

-నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
9440245771

కఠిన చట్టాలతోనే మానవ అక్రమ రవాణా అడ్డుకోవాలి



భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినప్పటికీ సమాజాన్ని పట్టిపీడిస్తున్న అత్యంత హేయమైన మానవ అక్రమ రవాణా వ్యారానికి అడ్డుకట్ట వేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయి. సంతలో పశువులను వస్తువులను అమ్మినట్లు మనుషులకు వెల కట్టి విక్రయించే విధానాన్ని23 వ రాజ్యాంగ అధికరణం నిషేధించినప్పటికీ ప్రభుత్వాలలో అమలు చేయాలన్న క్రియా శీల సంకల్పం కొరవడం వల్ల ఈ వ్యారం అప్రతిహతంగా కొనసాగుతుంది. మానవ అక్రమ రవాణా ద్వారా వ్యభిచారం' వెట్టి చాకిరి బిక్షాటన 'అవయవాలను దొంగిలించడం కోసం బాలలను మహిళలను మాయం చేసే మాఫీయా రాజ్యమేలుతుంది.కేంద్ర ప్రభుత్వ గణాంకాలు మానవ అక్రమ రవాణాలి 2019బి2021సం" రాల మధ్య కాలంలో దేశంలో అదృశ్యమైన బాల బాలికలు మహిళలు 13 లక్షలకు పైగా వున్నారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించిన గణాంకాల పట్ల సామాజిక ఆర్థికవేత్తలు విశ్లేషకుల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నగరాల్లో మహిళల మిస్సింగ్ కేసులు పిల్లల అపహరణ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. పోలీస్ రికార్డుల్లో కి రాని కేసులు అనేక సంఖ్యలో వున్నాయి.దేశములో పలు రాష్ట్రాలలో మానవ అక్రమ రావాణా వ్యాపారం చాప కింద నీరులా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ 'బీహార్ రాష్ట్రాలలో అత్యధిక కేసులు నమోదు అయినట్లు నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ జరిపిన అధ్యయనంలో తేలింది.

మానవ అక్రమ రవాణా సర్వే

తప్పి పోయిన బాలలు చాలా మంది ఇటుక బట్టిలలో బాల కార్మికులుగా వీధి బాలలుగాబస్టాండులో రైల్వే స్టేషన్లు ఫుట్పాతుల్లో బిక్షాటన చేస్తున్నారు. అక్రమ రావాణా కు గురైన వారు బిక్షాటన 'బి దొంగతనం వ్యభిచారం వృత్తుల్లో ఉన్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. కిరాతకుల చెరలో చిక్కుకొని శారీరక మానసిక లైగింక హింసకు గురౌతున్నారు. అల్పవేతనాలకు ఎక్కువ పనిగంటలు అసంగటిత ప్రైవేట్ రంగములో దుర్భర పరిస్థితుల్లో పనిచేస్తూ అనారోగ్యానికి అల్ప పౌస్తికాహారానికి గురౌతున్నారు. వీరి సంఖ్య దేశములో సుమారు 2కోట్ల పైగా వున్నారని అంచనా ప్రపంచ దేశాలు మానవ అక్రమ రవాణా నియంత్రణ చర్యలులి ప్రపంచ వ్యాప్తంగా మానవ అక్రమ రావాణా ను ఉక్కుపాదంతో నియ%శీ%త్రిస్తుంటే మన దేశంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు ఉదాసీన తను ప్రదర్శిస్తున్నాయి. మనుషుల తరలింపు లైంగిక.హింస దోపిడీ అక్రమ నిర్బంధం శ్రమ దోపిడీకి పాల్పడిన కేసుల్లో కఠినశిక్షలు విధిస్తున్నారు సింగపూర్ ఆస్ట్రేలియా కెనడా ఫిల్లిపెన్స్ .ఆస్ట్రియా దేశాల్లో మానవ అక్రమ రావాణా నిర్మూలనకు న్యాయవాదులకు న్యాయ.మూర్తులకు పోలీస్ అధికార్లకు ప్రభుత్వ అధికార్లకు కావలసిన శిక్షణ అందిస్తున్నారు పెద్ద ఎత్తున పరిశోధన వ్యూహాలను అమలు చేస్తున్నారు.

సుప్రీమ్ కోర్ట్ సూచన అమలు

మహిళా అభ్యుదయం బాలల సమగ్ర అభివృధి మాటలకే పరిమితమైంది ఓట్ల మీద చూపిన శ్రద్ధ మానవ అభివృధి పట్ల చూపడం లేదు. ప్రభుత్వాల వద్ద రాజకీయ సంకల్పం లోపించింది .భారత దేశ ప్రభుత్వం మానవ అక్రమ రావాణా ను అడ్డుకోవడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలన్న సుప్రీమ్ కోర్టు సూచన అమలుకు నోచుకోకవడం శోచనీయం.

పేదరికం మానవ అక్రమ రవాణా

దేశములో పేద మధ్య తరగతి యువతులను దారిద్రరేఖ కింద జీవిస్తున్న పేద బలహీన' తాడిత పీడిత 'వర్గాల గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగం ఆశ మాయ మాటలతో అక్రమ రావాణా వ్యాపారం చేస్తున్నారు. మానవ అక్రమ రావాణా మాఫియా గా ఏర్పడి పిల్లలను మహిళలను విదేశాలకు విక్రయిస్తున్నారు. కఠిన శిక్షలులి మానవ అక్రమ రావాణా శారీరక మానసిక హింసకుపాల్పడిన వారికి పడే శిక్షలు 15 శాతానికి మించడం లేదని అధ్యయనంలో వెల్లడైంది.ప్రభుత్వం ఒక వ్యక్తిని హత్య చేస్తే విధించే శిక్షలు మానవ అక్రమ రావాణా కు పాల్పడిన.వారికి వర్తింప చెయ్యాలి.

చట్టసభల్లో మహిళలకు సీట్లు రిజర్వేషన్స్ అమలు చెయ్యాలి మెరుగైన మహిళా భద్రత రక్షణ సంక్షేమ%శీ% అభివృధి పునరావాస చర్యలు ప్రభుత్వం చేపట్టాలి.

మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి పాటశాల కళాశాల స్థాయిలో మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి .యూనివర్సిటీలలో ఉమెన్ డెవలప్మెంట్ స్టడీస్ కోర్సు ప్రవేశ పేట్టి మహిళా సామాజిక ఆర్థిక రాజకీయ వికాసం కోసం పరిశోధన అధ్యయనం చేపట్టాలి.

అభివృద్ధితో మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి ఆర్థిక వ్యవస్థలో పేదరికం 'నిరుద్యోగం నిరక్షరాస్యత ' ఆర్థిక అసమానతలు సామాజిక అసమానతలను' వలసలు లింగ వివక్ష 'ప్రాంతీయ అసమానతలు అరికట్టే ఆర్థికాభివృద్ధి వ్యూహాలను ప్రణాళికను రూపొందించి ప్రజల జీవన నాణ్యత ప్రమాణాలను పెంచాలి ఆర్థిక సామాజిక పంపిణీ న్యాయం చేకూర్చాలి.

సామాజిక ఉద్యమం

గ్రామస్థాయిలో గ్రామసభ తల్లుల సంఘాలు మహిళా సంఘాలు యువజన సంఘాలు ఎన్'ఎస్'ఎస్ పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థలు మానవ అక్రమ రవాణా అడ్డుకోవడానికి ప్రజల భాగస్వామ్యంతో సామాజిక ఉద్యమాన్ని నిర్వహించాలి.పోలీస్ రెవెన్యూ న్యాయ నిపుణుల సమన్వయము తో మానవ అక్రమ%ఇ% రావాణా కు అడ్డుకట్ట వేయాలి. ప్రభుత్వాలు మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వచ్చే హేయమైన అమానుష మానవ అక్రమ రావాణా వ్యాపారాన్ని కఠిన చట్టాల కార్యాచరణతో అరికట్టాలి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరమ్
కరీంనగర్9440245771

మన దేశ ఓటర్ల సంఖ్య 96.88 కోట్లు

9 ఫిబ్రవరి 2024 నాడు ఎన్నికల కమీషన్ దేశవ్యాప్తంగ

ఎంవి యాక్ట్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలి
- సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ డిమాండ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్ మార్కెట్ ఆటో స్టాండ్ డ్రైవర్ల ఆధ్వర్యంలో నూతనంగా సిఐటియు యూనియన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యఅతిథిగా సిఐటియు మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పాల్గొని జెండావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎం.వి యాక్ట్ చట్టం వల్ల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతు కుటుంబ పోషణ భారంగా మారుతుందని పేర్కొన్నారు. వేల రూపాయల్లో ప్రభుత్వానికి చాలాన్ల రూపంలో చెల్లించాల్సి వస్తుందని మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్టు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రభుత్వ బస్సులలో ఉచిత ప్రయాణం తో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆటో డ్రైవర్లు తమ కుటుంబాలను పోషించుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కీలుకం లక్ష్మణ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆటో స్టాండ్స్ సరిగా లేకపోవడం వలన రోడ్డు పక్కన ఆపి ప్రయాణికుల్ని ఎక్కించుకోవడం వలన నో పార్కింగ్ పేరుతో ట్రాఫిక్ చాలనలు వేల రూపాయలు కట్టవలసి వస్తుందని, కుత్బుల్లాపూర్ ప్రాంతంలో పర్మినెంట్ ఆటో స్టాండ్స్ నిర్మించాలని ఆటో కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఆటోలు మంజూరు చేయాలని సూచించారు. అనంతరం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి, సందీప్ లు పాల్గొని డ్రైవర్స్ కు యూనియన్ ఐడి కార్డు, సీరియల్ నెంబర్ తో కూడిన స్టిక్కర్స్, యూనిఫార్మ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు అత్యంత క్రమశిక్షణతో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రజలకు మిగతా వాహనదారులకు ఇబ్బందిలు కలగకుండా పార్కింగ్ చేసుకోవాలని, ఆటోలలో ప్రయాణికుల పట్ల దురుసుగా ప్రవర్తించకూడదని, మద్యం తాగి వాహనాలు నడపరాదని మద్యపానం వల్ల జరిగే ప్రమాదాల తో కుటుంబాలు ఆగమవుతున్నాయని భార్యా పిల్లలు దిక్కులేని వాళ్ళు అవుతున్నారని వివరించారు. డ్రైవర్లు క్రమశిక్షణతో ఉంటే మా సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని అన్నారు. అనంతరం మార్కెట్ ఆటో డ్రైవర్స్ యాదగిరి, సందీప్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అంజయ్య, దేవదానం, ఆటో యూనియన్ నాయకులు ఎస్కే ఖలీల్, శ్రీనివాస్, జహీర్, కాజా వెంకట్ రాజు, యూసుఫ్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారం చౌరస్తాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కేంద్రం చౌరస్తా లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేకు ను కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులు స్థానికులతో కలిసి మిఠాయిలు పంచుకొని వేడుకలు జరుపుకున్నారు.

సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

- డివిజన్ అధ్యక్షుడిగా సోమన్న గారి శ్రీధర్ రెడ్డి ఎన్నిక



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి సహకారంతో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడుగా సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా హరి కిరణ్ ఆకుల, ప్రధాన కార్యదర్శిగా ద్వారంపూడి నాగిరెడ్డి, కోశాధికారిగా బి విజయభాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్సు గా ఎస్ చందు, ఓ వినోద్ కుమార్, పి రవీందర్ రెడ్డి, ఎండి యూసుఫ్, కదం రాహుల్, డి నాగేశ్వర్ రెడ్డి, కార్యదర్శులుగా సిహెచ్ గ్యాస్ ఫర్, కొమరయ్య, ఎండి యూసఫ్, ఏ శేఖర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా జి అనిత, ఫజియా, జి బాలాజీ గౌడ్, స్వాతి, టి లక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా అంజిరెడ్డి, ఎన్ జగదీష్, ఎస్డి అప్సర్, కే శ్రీనివాస్, సంతోషి, బి రవి ఎన్నికయ్యారు.

సూరారం డివిజన్ టిఎస్ ఐఐసి కాలనీలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సురారం 129 డివిజన్ టి ఎస్ ఐ ఐ సి కాలనీ లో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిదిక్, కాలనీ అధ్యక్షులు చక్క సురేష్ బాబు, పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేకును కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కర్యక్రమం లో సాయిబాబా, శివ ప్రసాద్, ముకుందరావు, బషీరుద్దీన్, మురళీదర్, రవి కుమార్, రోషన్, కిరణ్ కుమార్, ప్రసాద్ నాయుడు, రెహ్మాన్, చరణ్, కలీం, సాయి, శాంతి తదితరులు పాల్గొని పండ్లను పంపిణి చేశారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

అల్వాల్, ఫిబ్రవరి17 (నినాదం న్యూస్): అల్వాల్ సర్కిల్ బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన దిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు, అల్వాల్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు, ఎంబీసీ మాజీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్ ,ఢిల్లీ పరమేష్, వి.ఎన్, సతీష్ ,సయ్యద్ మోసిన్ ,విఎన్ రాజు ,సరిత రమేష్, సత్యనారాయణ, సందీప్, బాలరాజు, లక్ష్మణ్ యాదవ్, తిరుపతిరావు, ప్రభాకర్ ,సులోచన, వర్ష తదితరులు పాల్గొన్నారు.

గార్మి ఉత్సవాలలో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో మోహిన్ ఏర్పాటు చేసినటువంటి గార్మి ఉత్సవాలలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, దండే రాజు , సంజు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, బేకరీ గడ్డ ప్రెసిడెంట్ గఫర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- హాజరైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట బస్టాండ్ లో శనివారం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి కేకును కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, మహిళలకు పండ్లను పంపిణి చేశారు.

నాటు మొక్క హలీం సెంటర్ ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ప్రగతి నగర్‌లో జలీల్, నాయక్ ప్రారంభించిన నాటు మొక్క హలీం సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వారిరువురూ కలిసి ప్రారంభించినటువంటి బిజినెస్ లాభసాటిగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ సూరారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మండవ శివకుమార్, గాజుల రామారం 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు లేవని ఆందోళన

అల్వాల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): తమ కాలనీలో మౌలిక వసతులు లేవంటూ.. తమ కాలనీని పట్టించుకునే పాలకులు గాని అధికారులు లేరని సాయిబాబా నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆరోపించారు. శనివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి సాయిబాబా నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తమ కాలనీలో రోడ్డు ఆక్రమణల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సాయి బాబా నగర్ కాలనీని గుర్తించే అధికారులు గానీ పాలకులు గాని లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రస్తుతం కాలనీలో అక్యుపెన్సి ప్రకారం సరిపోవడం లేదని, ఎక్కడో చోట డ్రైనేజీ పొంగిపొరులుతుందని, రేమొడ్లింగ్ చేసే అవసరం ఉన్నదని తెలిపారు, కాలనీలో నివాసితులు తమ ఇండ్ల ముందు ర్యాంపులు, చెట్ల కోసం ఇనుపకంచెలతో నిర్మాణాలు చేపట్టడంతో ఆక్రమణకు గురైన రోడ్లు ఇరుకుగా మారి కార్లు ప్రయాణించడానికి కానీ, నిలపడానికి కాని ఇబ్బందుల అవుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. కాలనీలో అంతర్గత రోడ్లు సరిగా లేవని వెంటనే సిసి, బీటీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. కాలనీలోకి గత 10 రోజుల నుండి మంచి నీరు రాక నీటి సమస్య తీవ్రతరమైందని సంబంధిత జలమండలి అధికారులకు విన్నవిస్తే ఏవో సాకులు చెప్పి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి శుక్రవారం వారాంతపు సంత వలన రోడ్డు ఇరుకుగా తయారై ఇబ్బంది అవుతుందని, దీని వలన ప్రతి శుక్రవారం నరకం అనుభవిస్తున్నామని వాపోయారు. కాలనీలోని నిర్మాణాలలో వాణిజ్యపరమైన హాస్టళ్లు, వివిధ రకాల కార్యాలయాలు ఏర్పాటు చేయడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా తమ కాలని పై అధికారుల, పాలకుల దృష్టి సాధించడం లేదని, ఇకనైనా తమ కాలనీ పై దృష్టి పెట్టి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని పత్రికా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీధర్, కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే సంజీవరెడ్డి, జనరల్ సెక్రెటరీ సమ్మిరెడ్డి, శాలివాహన్, వరుణ్ కుమార్, సత్యనారాయణ, సుభాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన తీర్మాన బిల్లును ప్రవేశపెట్టినందుకు హర్షం

అల్వాల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిసి కుల గణన సమగ్ర తీర్మానము బిల్లును ప్రవేశపెట్టడంను, దాన్ని ఆమోదించడం వలన బీసీ కులాలు హర్షిస్తూ.. శనివారం అల్వాల్ పట్టణ పరిధి అంబేద్కర్ నగర్ లో అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు బిసి ఆరాధ్య దైవం జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఎస్ కే అప్సర్, లక్ష్మీకాంతరెడ్డి, కొండల్ రెడ్డి చిట్టిబాబు, సిఎల్ యాదగిరి, యాదలయ్య, సర్వేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శకుంతల నాయుడు, లక్ష్మి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజ స్తంభ పున ప్రతిష్ట

అల్వాల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం టెంపుల్ అల్వాల్లో ఆలయమునందు నూతన ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమము మూడు రోజులుగా సాగు తుందని ఆలయ వ్యవస్థాపకధర్మకర్తల చైర్మన్ రాజా సంజీవ్ గోపాల్ సై చర్, ఆలయ ఈవో వీరేశం తెలిపారు మొదటి రోజు స్వామి వారికి అంకురార్పణ మరియు హోమము నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సెంచర్ ఆలయ కార్యనిర్వాహక అధికారి మఠం వీరేశం, విజయ సారథి(ప్రధాన అర్చకులు) ఆలయ అర్చకులు రఘు పంతులు వంశీ పంతులు శ్రీనివాస్ పంతులు రామచంద్రరావు భక్తులు పాల్గొన్నారు.

నేడు కావాల్సింది ఆచరణాత్మక భాషా విధానం

- ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు



శేరిలింగంపల్లి-నినాదం న్యూస్: తెలుగు భాష అభివృద్ధి, అది చదువుకునే వారికి ఉపాధి అవకాశాలు రావాలంటే ఆచరణాత్మక భాషా విధానం కావాలని, సమాజంలో వాస్తవాన్ని పాఠ్యాంశాల భోధనలన్నీ ఆచరణాత్మకంగా ప్రభుత్వాలు అమలు చేయాలని హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలుగు మహా కాంగ్రెస్ సభలలో తెలుగు శాఖల అధ్యక్షులు సమావేశంలో పాల్గొని 'వర్తమాన తెలుగు భాషా సాహిత్యాల గమనం, గమ్యం' అనే అంశంపై మాట్లాడారు. ఈ సమావేశానికి ఉస్మానియా తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య చింతకింద కాశ్మీర్ అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నూతన విద్యా విధానం (2020) ప్రకారం మాతృభాషలకు అత్యధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆచరణలో సంస్కృతం ఇంటర్మీడియట్ తో పాటు డిగ్రీలో కూడా కంపల్సరీ అవుతున్న స్థితి కనిపిస్తుందని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తెలుగు సిలబస్ రూపకల్పనలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించుకోవాలని, అలా చేయడానికి విశ్వవిద్యాలయాల కేంద్రంగా స్వయంప్రతిపత్తిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆచార్య దార్ల సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందే తెలుగువారి భాష, సాహిత్యం, సంస్కృతి, చరిత్రలను దృష్టిలో పెట్టుకొని 'తెలుగు డయాస్పోరా సాహిత్యం'అనే పాఠ్యాంశాన్ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ వారు రూపొందించి, అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మాతృభాషల అమలుకోసం వివిధ అధికారిక సంఘాలు ఉన్నప్పటికీ, వాటికి కొన్ని పరిమితుల నేపథ్యంలో తెలుగు కాంగ్రెస్ సమావేశాలు జరగాలనీ, దాన్ని ప్రతి ఏడాదీ నిర్వహించుకోవడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సూచించారు. తెలుగు భాష పూర్తిస్థాయిలో అమలు కావడానికి, పరిశోధనలు జరగడానికి పారిభాషిక నిఘంటువులు, నిఘంటువులు, మిశ్రమం భాషా నిఘంటువులు రూపొందించుకున్నప్పుడే ఆలోచనకు ఆచరణతోడవుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య గంపావెంకటరామయ్య, ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పఠాన్ కాశీమ్ ఖాన్, తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఆచార్య రెడ్డి శ్యామల, తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పి.కనకయ్య, ఆచార్య లావణ్య, యోగివేమన విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పార్వతి, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య సుభాషిణి, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి ఆచార్య రజని, పాలమూరు విశ్వవిద్యాలయం నుండి ఆచార్య సుధారాణి, ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం నుండి డా.గరికిపాటి గురజాడ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి-నినాదం న్యూస్: మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ లోని మిద్దెల మల్లారెడ్డి నివాసం వద్ద కెసిఆర్ చిత్రపటం ఏర్పాటు చేసి కేకు కోసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసి గెలిపించుకొని కెసిఆర్ కు కానుకగా ఇద్దామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిఆర్ఎస్ జి.మనోహర్ గౌడ్,పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలోని ప్రభుత్వ భూములను రక్షించండి

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి-నినాదం న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ భూములను రక్షణ కల్పించి కాపాడాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ను కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, సంబంధిత అధికారులకు చేపట్టే అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికలు సిద్ధం చేసే విధంగా ఆదేశించాలని కోరారు.అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడే విధంగా తగు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వి.జగదీశ్వర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్

- సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డీ స్వర్ణాలతా రెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): ప్రజా ఉద్యమంతో సాధించిన ర్రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డీ స్వర్ణాలతా రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను స్వర్ణాలతారెడ్డి మూడుగుళ్ల చౌరస్తా లోని అంగన్ వాడి కేంద్రంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి వారు కేక్ కట్ చేశారు. అనంతరం పిల్లలకు బిస్కట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డీ స్వర్ణాలతారెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి , లక్ష్మణ్ ఠాకూర్, సుభాష్, పరమేష్, మదారి, జ్యోతి, రాధా, పరిమిల, రమేష్, హరి, మల్లేష్, ప్రసూన్, శ్రీకర్, నవీన్, భాస్కర్, అభిమానులు పెద్దలు చిన్నలు మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు

సదాశివపేట, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి ,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు సదాశివపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేకర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్ లు చౌదరి ప్రకాష్, ఆకుల శివ, విద్యాసాగర్ రెడ్డి, నాయకులు వదోని రాజు, సత్యం గౌడ్, మొబీన్, ఖాజా, నసీర్, విజయ్,కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

మహేశ్వరం, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ కార్యాలయం ముందు గత 2021 సంవత్సరం నాటిన చెట్లు మొక్కల గుర్తు చేసుకుంటూ నేడు2024 చెట్టు పెద్దగా అయిందని స్థానిక నాయకులతో కలిసి మాజీ సీఎం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి నిరుపేదలకు పంచారు. ఈ సందర్భముగా అధ్యక్షులు చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి మాజీ సీఎం కేసీఆర్ తోనే సాధ్యమైంది అన్నారు. ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆ భగవంతున్ని కోరారని అధ్యక్షులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ : మాజీ ఎమ్మెల్యే

- కారేపల్లిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్
- తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే, ఎంపీపీ



కారేపల్లి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బిఆర్ఎస్ రథసారథి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కారేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ నాయకుడు, రాష్ట్ర సాధకులు, అపరభగీరధుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. కెసిఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే, పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. అదేవిధంగా విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్ర స్థానంలో తెలంగాణ నిలిచిందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని, పట్టణాలు అభివృద్ధి సాదించాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ సర్పంచ్లు మాలోత్ కిషోర్, బానోత్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి అనిఫ్, జాల సాంబ, బానోత్ భాస్కర్ నాయక్, కోటి నాయక్, కృష్ణారెడ్డి, అదెర్ల రాములు, చెవుల చందు, మత్రు నాయక్,సక్రు నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన తీర్మానంపై సంబరాలు

- పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేటర్ శ్రీదేవి

కాప్రా, ఫిబ్రవరి17(నినాదం న్యూస్)
రాష్ట్రంలో సమగ్ర కుల సర్వేకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల శనివారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీలో ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కులగణన అసెంబ్లీ తీర్మానం ప్రతిపక్ష పార్టీలు కూడా ఆమోదించడం శుభపరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహని కలిసిన నీలం మధు ముదిరాజ్

సంగారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన యువనేత నీలం మధు ముదిరాజ్ మంత్రి దామోదర రాజనర్సింహ ని సంగారెడ్డిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతు నీలం మధు ముదిరాజ్ రాకతో పటాన్ చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపడడంతో పాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు సహకరిస్తుందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నాయకులు, కార్యకర్తలతో ఐక్యమత్యంతో పని చేయాలని సూచించారు. మంత్రి దామోదర సూచనలను విన్న నీలం మధు మంత్రి దామోదర రాజనరసింహ అదేశాలకనుగుణంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దామోదర రాజనరసింహ సలహాలు, సూచనలతో అందరిని కలుపుకుని మెదక్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో తన వంతు పాత్రను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి సహకారంతో ప్రజా పాలనలో బాగస్వామినై ప్రజ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు సేవ చేస్తానని, పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో బీసీ గణన చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. బీసీ గణనతో బీసీ ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక న్యాయం జరగడంతో పాటు రాజకీయంగా బీసీలు ఎదగడానికి అవకాశం వస్తుందన్నారు. బీసీ గణన నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి దామోదర రాజనర్సింహ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ నిర్ణయంతో బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్,నారాయణరెడ్డి,అన్వర్ పటేల్, తిరుమల్ రెడ్డి,సుంకరబోయిన మహేష్,ప్రభు,మల్లేష్,వంశీ, ప్రశాంత్,శంకర్, గోపాల్, అనిల్,నరేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై తీర్మానం పట్ల సంబరాలు

- పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పరమేశ్వర్ రెడ్డి

కాప్రా, ఫిబ్రవరి17(నినాదం న్యూస్)
రాష్ట్రంలో సమగ్ర కుల సర్వేకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీలో ఆమోదం తెలిపిందని, రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కుల గణనకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఉప్పల్ లోని చిలుకానగర్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వరరెడ్డి పాల్గొని పూలే చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డీ, బజారు జగన్ గౌడ్, ఆగమ్ రెడ్డి, ఉప్పల్ ఏ బ్లాక్ బీసీ సెల్ అధ్యక్షులు ఓర్సు పెంటయ్య, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, ఏ బ్లాక్ మహిళ అధ్యక్షురాలు అమరేశ్వరి, సీనియర్ నాయకులు కొంపెల్లి బాలరాజు, చిల్కనగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, ఉపాధ్యక్షులు ఎడ్ల అంజయ్య, ప్రధానకార్యదర్శి నల్లవెల్లి మహేందర్, కర్యదర్శి సురెష్ గుప్త, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు దండుగుల శంకర్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్, డివిజన్ ఎస్ సీ సెల్ అధ్యక్షులు పస్తం శ్రీరాములు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుశీల, డివిజన్ యూత్ అధ్యక్షులు సత్యం, జగదీష్, హాసన్, ఫణి కుమార్, మన్నన్, రాజేష్, ఎం రాజేష్, డేవిడ్, పి రమేష్, కిరణ్, భాస్కర్, శేఖర్, రాము గౌడ్, రాజు, శోభా రెడ్డి, ప్రేమలత, బండారి జ్యోతి, పీసీ భాగ్యలక్ష్మి గారు,సుమత గారు, గీత, సునీత, శ్రీలత, సుంధ్య, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన వెళ్ళాల రాం మోహన్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు వెళ్లాల రాంమ్మోహన్ బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నాయకులు శాస్త్రి, సీతారాం కృష్ణా, సుధారాణి, గీతా, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

సదాశివపేట ఫిబ్రవరి 17(నినాదం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర రావు 70 వ జన్మదిన వేడుకలు సదాశివపేట పట్టణంలోనీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గోల ఆంజనేయులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్, ఎంపీటీసీలు సత్యనారాయణ ,మాధవరెడ్డి, సునీత సుధాకర్, హైమద్, సంతోష్ గౌడ్, మాజీ సర్పంచులు నవీన్ ,లక్ష్మారెడ్డి ,రాములు, అశోక్ ,నాగేష్, సలావుద్దీన్, నరేష్ గౌడ్, హనుమంత్ రెడ్డి,శేకర్, మండల పార్టీ నాయకులు యాద గౌడ్, చోటు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి, బిఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు

మల్కాజిగిరి, ఫిబ్రవరి17(నినాదం న్యూస్)
భారత రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం మల్కాజిగిరి చౌరస్తాలో బిఆర్ఎస్ కార్పొరేటర్ లు మేకల సునీత రాము యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బద్దం పరుశురాం రెడ్డి, అమీనుద్దీన్, జీకే హనుమంతరావు ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని భారీ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. చౌరస్తాలోని గాంధీ పార్క్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ సాధించడంలో గాని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి కృషి చేశారని పేర్కొన్నారు. కేసిఆర్ జన్మదినోత్సవం ను మల్కాజిగిరి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు పండగ వాతావరణం లో జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పాడిపంటలు, సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలి

- రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు.శనివారం ఆయన నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చెరువు గట్టు గ్రామంలోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారు జామున కల్యాణోత్సవం కన్నుల పండుగగా వైభవంగా జరిగింది. ప్రధాన ఆలయం నుంచి స్వామి వారిని, అమ్మవారిని నంది వాహనంపై మంగళవాయిద్యాలు, భజనల మధ్య కల్యాణ మండపం వద్దకు తీసుకొచ్చారు. వేద పండితులు వేదమంత్రోచ్ఛరణల నడుమ కల్యాణ తంతు జరిపించారు. స్వామి వారికి మంత్రి శేష వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాబోయే మూడు నెలల్లో బ్రాహ్మణ వెళ్ళేంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తామని అన్నారు. మొదటి విడతలో 60 వేల ఎకరాలకు నీటి విడుదల చేస్తామని,అదే రోజు సీఎం రేవంత్ రెడ్డిచే సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. చెరువుగట్టుకు రెండో ఘాట్ రోడ్డు, భక్తులు నిద్రించేందుకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాబోయే కాలంలో బ్రాహ్మణ వెల్లంల, ఎస్ఎల్ బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించి పేదల గుండెల్లో ఉంటామని అన్నారు.తెల్లవారుజామున జరిగిన స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అలాగే రాబోయే 4 రోజులలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మొక్కులు సమర్పించేందుకు భక్తులకు అనుమతించాలని తెలిపారు. స్వామి వారి ఉత్సవాలు తిలకించేందుకు భక్తులకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపేసి గట్టుపైకి రావాలని, పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని అందుకు అనుగుణంగా మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహకారం అందిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ఈ కల్యాణోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. మునిసిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ రవి, డిఎస్‌పి శివరాం రెడ్డి. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, వేద పండితులు బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రమణ్య దీక్షాతావదాని, శివశ్రీ డాక్టర్ పి. నీలకంఠ శివాచార్య, ప్రధాన అర్చకులు డాక్టర్ పి. రామలింగేశ్వర శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లాతో పాటు, ఇతర జిల్లాల నుండి దాదాపు లక్ష మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.

కంబాలపల్లి రాములు మృతి బాధాకరం

చింతపల్లి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
మండలంలోని హరిజనపురం గ్రామానికి చెందిన కంబాలపల్లి రాములు మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం హరిజనపురం గ్రామంలో రాములు మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులు రామకృష్ణను ఆయన పరామర్శించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన శ్రీరాములు ను ఆయన పరామర్శించారు.ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నట్వ గిరిధర్,మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గొపిడి కిష్టారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్ రావు,బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,యస్సి సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉడుత అక్రం యాదవ్,దండేటికార్ ప్రసాద్, దండేటికార్ మోహన్,ఆరెకంటి రాధాకృష్ణ,బిచ్యనాయక్,దర్శనం సైదులు,జక్కుల వెంకటయ్య,తంగెళ్ల శ్రీనివాస్,సిమర్ల శ్రీను యాదవ్,ఆరెకంటి మురళి,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహనా పెంపొందించుకోవాలి

- సైన్స్‌తోనే సమాజ ప్రగతి
- ప్రభుత్వ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జనార్ధన చారి

దోర్నకల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
భౌతిక,రసాయన మరియు జీవశాస్త్ర లో ఉపాధ్యాయుల ఫోరంల సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో నిర్వహించినారు.మరిపెడ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనా చారి ప్రశ్న పత్రాల లింకును విడుదల చేసి ఆన్లైన్ పద్ధతిలో పోటీలను ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సైన్స్ తోనే సమాజ ప్రగతి జరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రశ్నించే,పరిశోధించే తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెపుడి విద్యార్థులు బోడపట్ల మనోహర్, పి.చందనలు మొదటి,రెండు స్థానాలలో నిలిచినారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మధు,కేదారి, రాజు,మొగిలి,ప్రకాష్,స్వప్న, శౌరి,జహెదా బేగం లు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కేకు కట్ చేసి బీఆర్ఎస్ అధినేతకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
మిర్యాలగూడ పట్టణంలోనీ వైదేహి టౌన్ షిప్‌లో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ సభ్యులంతా కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, విజయపథంలో ఎల్లప్పుడూ ముందుకెళ్లాలని భాస్కర్ రావు ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గ%శీ%పూడి నారాయణ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీబ్అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ మోసిన్ అలీ, ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఎంపీపీ బాలు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, చౌగాని బిక్షం గౌడ్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు షెహనాజ్ బేగం, పట్టణ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, కార్యదర్శి పద్మ, కోదాటి రమా, మాజీ ఎంపీపీ జానయ్య, అబ్దుల్ కరీం, కౌన్సిలర్లు ఇలియాస్, వజ్రం, సాధినేని శ్రీనివాస రావు,వడ్డేపల్లి శ్రీనివాస్,మన్నెం శ్రీనివాస రెడ్డి,పశ్య శ్రీనివాస్ రెడ్డి, భీమ్ లా నాయక్,మాజీద్,ఐల వెంకన్న, బాసాని గిరి, ఆయిల్ శశ్రీను, శ్రవణ్ రెడ్డి, గోవింద రెడ్డి, నాయకులు చంటి,నల్లగ%శీ%తుల నాగభూషణం,యేసు, మిర్యాల మధుసూదన్,పండగ క్రాంతి,సచిన్, చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ లు,మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, దుండిగల శ్రీనివాస్, పేరాల కృపాకర్ రావు, చిర్ర మల్లేష్, జెర్రిపోతుల గిరిబాబు,చింతల వెంకటేశ్వర్లు,కొండారపు బ్రదర్స్,అంజి,కామిశెట్టి శ్రీను, చామర్తి వెంకటేశ్వర్లు,అలగుబెల్లి నాగరాజు,వీర నాయక్,రాము, ప్రభాకర్ రావు,రామవతరం, రామసింగ్, రవీందర్ నాయక్ మాలవత్, పట్టణ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దినేష్ యర్రమల్లా,తీరంశెట్టి కోటేశ్వర రావు,కిషన్ నాయక్,వినోద్, అసీమ్, శేఖర్,జక్క నాగేశ్వర రావు,పద్మయ్య, బిక్షా నాయక్, రవి నాయక్, సంజీవ రెడ్డి, సురేష్ నాయక్, సింగన్న, ముత్తయ్య, శ్రీహరి, సైదా నాయక్, చదుర్ల శ్రీనివాస్, తుమ్మల ఏడుకొండలు,గౌతం, వాజీద్, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంపొందించాలి

చింతపల్లి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
విద్యార్థులలో ఆలోచనాశక్తిని పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని కురుమేడు గేటు వద్ద ఉన్న నవోదయ మోడల్ పాఠశాలలో శనివారం జరిగిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదులలో బోధించే అంశాలపై విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులు ఇష్టపడి కష్టపడి విద్యనుభ్యసించాలని సూచించారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థి తమ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతా ఎదగడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను, గురువులను గౌరవించినప్పుడే , భవిష్యత్తు లో తాము కూడా గౌరవించబడతారని ఆయన తెలిపారు. ఉత్తమ సమాజ నిర్మాణం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్.పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి ,ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ లను పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు వంశీ ,పండు ,సంధ్య ,నదియా, కావ్య, గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద పిల్లలకు అండగా నిలుస్తున్న జయశంకర్ ఫౌండేషన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహా ముత్తారం మండల కేంద్రానికి చెందిన దుగిని రాజేశ్వరి తన చిన్నతనంలోనే అమ్మానాన్నలు చనిపోవడంతో 5వ తరగతి వరకే చదివి మధ్యలో స్కూల్ మానేసి అప్పటినుండి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తు అప్పుడప్పుడు చదువుకునే పిల్లలను చూసి కంట తడి పెట్టుకునేది చదువుకోవాలని ఉన్న చదివించే వాళ్ళు ఎవరు లేక తనలో తాను కుమిలిపోయేది మహాదేవపూర్ మండల్ మెట్ పల్లి గ్రామానికి చెందిన ఏటా కోమలత చిన్నప్పుడే అమ్మానాన్నలు చనిపోవడంతో అమ్మమ్మ దగ్గర ఉంటూ కూలి పని చేసుకుంటుంది వీరిద్దరికీ చదువు మధ్యలో మానేసిన నిరుపేద పిల్లలకు జయశంకర్ ఫౌండేషన్ వారు ఎగ్జామ్ ఫీజు కడుతున్నారని తెలుసుకొని జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి వారి విషయం చెప్పడంతో వారి పరిస్థితిని అర్థం చేసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇద్దరిని మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ స్కూల్ కు తీసుకొని వెళ్లి ఓపెన్ టెన్త్ పరీక్ష ఫీజులు చెల్లించడం జరిగింది.

మేడారం జాతర దృష్ట్యా బస్టాండులో పోలీస్ సిబ్బందిని కేటాయించండి

- తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ బి. విశ్వనాథం

తొర్రూరు, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
మేడారం జాతర దృష్ట్యా తొర్రూర్ బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సులను కేటాయించడం జరిగిందని దీనితో ప్రయాణికులు రద్దీ ఎక్కువగా ఉంటుందని బందోబస్తు దృష్ట్యా బస్టాండ్లో పోలీస్ సిబ్బందిని నియమించాలని తొర్రూరు డిఎస్పి ని తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ బి విశ్వనాథం కోరారు. శనివారం డిపో మేనేజర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పి వి సురేష్ ను శాలువాతో సంబంధించి శుభాకాంక్షలు తెలిపి బస్టాండులో సిబ్బందిని నియమించాలని డి ఎస్ పి కి విన్నవించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీ దృష్ట్యా బస్టాండులో బందోబస్తు కోసం కానిస్టేబుళ్లను ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ కు హామీ ఇచ్చారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా బస్టాండ్ లో పెట్రోలింగ్ చేయాలని సిఐ సంజీవ్ కు డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రజితా రెడ్డి, తిరుమల రావు తదితరులు ఉన్నారు.

ఇరువురి రాజీకి ఒప్పించి కేసులను విరమింపజేయడం అభినందనీయం

- హైకోర్టు న్యాయమూర్తి జే. శ్రీనివాసరావు
- లోక్ అదాలత్ కేసులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జెల్ల సతీష్‌కు ప్రశంసాపత్రం

తొర్రూరు, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
ఫిర్యాదు దారు మరియు ముద్దాయి ఇరువురిని రాజీకి ఒప్పించి లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని హైకోర్టు న్యాయమూర్తి జే. శ్రీనివాసరావు అన్నారు. శనివారం లోక్ అదాలత్ కేసులలో తొర్రూరు కోర్టు కానిస్టేబుల్ జెల్ల సతీష్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను మహబూబాబాద్ జిల్లా కోర్టులో హైకోర్టు న్యాయమూర్తి జే. శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని సతీష్ కు అందజేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జే శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఇలా ప్రశంసా పత్రాలు అందజేయడం వల్ల మరింత ఉత్సాహవంతంగా విధులు నిర్వహిస్తారని అన్నారు. ప్రజలు కూడా గమనించుకొని క్షణికావేశంలో విమర్శలకు పోయి చిన్నచిన్న కేసులు పెట్టుకున్న వారు శత్రువులుగా మిగిలిపోకుండా రాజీమార్గమే ఉత్తమ మార్గమని తెలుసుకొని కేసులను రాజీ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం జెల్ల సతీష్ మాట్లాడుతూ ఎవరి విధులు వారు సమర్థవంతంగా నిర్వహిస్తే అవార్డులు వాటి అంతట అవే వస్తాయని... హైకోర్టు జడ్జి చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించడం ఎంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని కలిసిన ప్రవీణ్ కుమార్

వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఐఓసీ, యూఎస్ఏ మెంబర్ చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై. అనంతరం చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి తో వరంగల్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వివరించడం జరిగిందని, అందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై టికెట్ హామీ ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ నెల 19న సోమవారం రాహుల్ గాంధీ ని లక్నో లో కలవడానికి సమయం ఇచ్చారని, వరంగల్ పార్లమెంట్ లో అభివృద్ధిని అడ్డుకునేలా ఎన్నెన్ని అవకతవకలు ఉన్నాయో రాహుల్ గాంధీ కి వివరించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నుండి యువతరం ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్యాదే నవీన్, కన్నాల రవికుమార్, హనుమకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా భరోసా సెంటర్..

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధిత మహిళలు బాలలు అధైర్య పడకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా భరోసా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు దీనిలో భాగంగానే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ ను ప్రారంభించుకున్నామని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు భరోసా కేంద్రాన్ని జిల్లా పోలీసు కార్యాలయం సమీపంలోని సింగరేణి భవనంలో ఏర్పాటు చేయడం చేయడం జరిగింది. నేటి నుంచి బాధిత మహిళలకు, బాలలకు ఈ కేంద్రం అన్ని రకాలుగా సహాయకారిగా ఉంటుందని లైంగిక వేధింపులకు గురైన మహిళలకు, బాలలకు ఆసుపత్రులు, పోలీస్ స్టేషన్లు కు దూరంగా ఒక మంచి వాతావరణంలో వైద్యాన్ని, న్యాయ సహాయం, కౌన్సిలింగ్ వివిధ రకాలైన అన్ని సౌకర్యాలు ఒకే గొడుగు కింద అందించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్స్ సేఫ్టీవింగ్ పర్యవేక్షణలో షీ టీమ్స్, భరోసా కేంద్రాలు విజయవంతంగా పనిచేస్తున్నాయన్నారు. మహిళలు బాలలపై నమోదైన కేసుల్లో కేసు నమోదు తర్వాత నుండి విచారణ పూర్తయి, కోర్టులో చార్జి చార్జిషీట్ సమర్పించే వరకు, బాధితులకు అన్ని రకాల సపోర్ట్ ఈ భరోసా కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందనీ, ఎస్పి పేర్కొన్నారు. మోసపోయిన బాధితులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మనోధైర్యాన్ని పెంచి, మళ్లీ వంచనకు గురి కాకుండా చూడటం తిరిగి స్వేచ్ఛ జీవితాన్ని కల్పించడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఫోక్సో, రేప్, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కు సంబంధించి కేసులలో బాధితులకు సత్వర న్యాయం చేయడం కోసం ఆయా కేసులను భరోసా సెంటర్ కి బదిలీ చేయడం ద్వారా, మెడికల్ ఎగ్జామినేషన్ బాధితుల వాంగ్మూలం నమోదు, బాధితురాలికి మానసిక దృఢత్వానికి కౌన్సిలింగ్ ఇప్పించడం, బాధితురాలు స్టేట్మెంట్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నమోదు చేయడం, బాధితురాలికి పునరావాసం ఇవ్వడం వంటి పనులు జరుగుతున్నాయని అన్నారు. బాధితులు నిర్భయంగా ఉండవచ్చని సూచించారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు ఏ. సంపత్ రావు, జి. రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, భరోసా సెంటర్ ఇన్చార్జి సీఐ అజయ్ కుమార్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

వాసవి సేవా సమితి రాష్ట్ర సభ్యురాలిగా డాక్టర్ దివ్యసుధింద్ర

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

శ్రీ వాసవి సేవా సమితి మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా వనపర్తి త్రినేత్ర హాస్పిటల్ కంటి వైద్యులు డాక్టర్ దివ్య సుధింద్ర ను నియమించినట్లు శ్రీవాసవి సేవ సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ వృత్తిలో సేవ గుణం కలిగిన డాక్టర్ దివ్య సుధింద్ర మూడేళ్లుగా పేదవారికి ఎలాంటి రుసుము తీసుకోకుండా కంటి వైద్య సేవలు అందిస్తూ తన వృత్తిలో కూడా సేవాభావాన్ని చాటారు. గతంలో సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలలో తన వంతుగా సహకారాలు అందించారు.సమాజ సేవలో ఆమె పాత్ర కొనసాగాలని పూరి సురేష్ శెట్టి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య సుధింద్ర మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పచెప్పిన బాధ్యతను అంకితభావంతో నెరవేరుస్తూ ముందుకు వెళ్తానని నాకు అవకాశం కల్పించిన వాసవి సేవా సమితి గౌరవ చైర్మన్ మాజి రాజ్యసభ సభ్యులు టి జి వెంకటేష్, వ్యవస్థాపక అధ్యక్షుల కు పూరి సురేష్ శెట్టి కి కృతజ్ఞతలు తెలిపారు.

తోకల వెంకటయ్య మృతి బాధాకరం

చింతపల్లి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

మండలంలోని సాయి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోకల వెంకటయ్య అకాల మృతి బాధాకరమని ఆ గ్రామ మాజీ సర్పంచ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశగోని రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎం మల్లేపల్లి సర్పంచ్ మర్ల వెంకటయ్య యాదవ్, అమర్నాథ్ గౌడ్, మునుకుంట్ల శ్రీనివాస్, యాచారం సత్యనారాయణ, గండేటి జంగయ్య, మునుకుట్ల యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థిని శ్రీనిధిని అభినందించిన కలెక్టర్

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

చిన్న వయసులో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థిని శ్రీనిధిని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఈవో దుర్గాప్రసాద్ లు అభినందించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ లు విద్యార్థిని శ్రీనిధి ని అభినందించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు ను వారి చేతుల మీదుగా అందజేశారు. సుభాష్ నగర్ లోని నారాయణ పాఠశాలకు చెందిన శ్రీనిధి పిపి-1 విద్యార్థిని, పిన్న వయసులోనే 28 భారతీయ రాష్ట్రాల రాజధానులు, 9 జాతీయ చిహ్నాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, గాయత్రి మంత్రం, గణితంలో రెండో ఎక్కాలను చదవడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించిందన్నారు. చిన్న వయసులో ఇలాంటి రికార్డ్స్ సాధించినందుకు విద్యార్థిని శ్రీ నిధి మేధాశక్తిని కలెక్టర్, డీఈఓ అభినందించారు. మునుముందు ఇలాంటి రికార్డులు సొంతం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల తెలంగాణ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ జ్యోష్ణ, విద్యార్థిని తల్లిదండ్రులు వెంకటేష్, సుష్మ రాణి తోపాటు పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్- ఐపాస్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రవి నాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నినాదం న్యూస్)

టీఎస్ -ఐ పాస్ కింద పరిశ్రమల ఏర్పాటుకై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిర్దేశించిన సమయంలో అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా పరిశ్రమ ప్రోత్సాహక కమిటీ, టి.ఎస్-.ఐ పాస్, టీ- ప్రయిడ్ సమావేశంలో 2014 టిఎస్ఐ పాస్ చట్టం కింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన అన్ని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు సకాలంలో పరిశీలించి నిర్దేశించిన సమయంలో గా అనుమతులు ఇవ్వాలని చెప్పారు. టీ- ప్రైడ్ కింద షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారులకు సబ్సిడీ ప్రోత్సాహంగా ఇచ్చే పథకాలు, అదేవిధంగా షెడ్యూల్డ్ తెగలు, ఇచ్చే పథకాలపై సమీక్ష నిర్వహించారు. టి.ప్రైడ్ కింద షెడ్యూల్డ్ కులాల లబ్ధిదారుల కేటగిరిలో ట్రాన్స్పోర్ట్ సెక్టర్ కు సంబంధించి ట్రాక్టర్ లు,ట్రాలీ లు, కార్ లు, గూడ్స్ క్యారేజీ లకు 6 గురికి 23 లక్షల 61 వేల 868 రూ.లు సబ్సిడీ,ఎస్.టి.లకు 9 మందికి 27 లక్షల 77 వేల 597 రూ.లు సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబురావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యల ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తుచర్యలుచర్యలుతీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటి వరకు తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించుట, ఓటరు అవగాహన, పోలింగ్ స్టేషన్ ల పేర్ల మార్పు వంటి అంశాల పై తీసుకున్న చర్యలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తుది ఓటరు జాబిత వచ్చినప్పటికీని డబుల్ ఓటర్, మరణించిన వారి పేర్లు తొలగించటం వంటి వాటిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు.పొలిటికల్ పార్టీల ప్రతినిధుల దృష్టిలో ఇంకా ఏమైనా అంశాలు లేదా ఫిర్యాదులు ఉంటే చెప్పాలని కలెక్టర్ సూచించారు.ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాల్లో ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు లేవని రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తిని వ్యక్తం చేశారు.ఓటరు జాబితా మున్సిపాలిటీ, మండలాల వారీగా వేరు చేసి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు కోరారు. ఇందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదులిచ్చారు. రిపేరులో ఉన్న ఇవియం ల ను ఈసిఐ.యల్ కు తరలింపు ఉదయం కలెక్టరేట్ శిక్షణ ఇవియం గోదాం నుండి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిపేరులో ఉన్న 28 బ్యాలెట్ యూనిట్లు, 1 కంట్రోల్ యూనిట్, 12 వివి ప్యాట్ లను ప్రత్యేక వాహనంలో పోలీస్ భద్రత మధ్య హైదరాబాద్ లోని ఈసిఐఎల్ కంపెనీకి పంపించారు. ఇటీవల జరిగిన మొదటి స్థాయి ఈవియం ల పరిశీలనలో వీటికి మరమ్మతు అవసరం ఉన్నట్లు గమనించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆర్ డి ఓ పద్మావతి రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఆర్.ఎస్. నుండి సయ్యద్

జమీల్ , ఎం. ఐ ఎం నుండి రహీమ్, టి.డి.పి నుండి కే. శంకర్, బి.జే.పి నుండి డి. ప్రవీణ్, కాంగ్రెస్ నుండి వేనాచారి, బి.ఎస్.పి నుండి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సర్వే చేపట్టడం అభినందనీయం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్...

కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం అవుతున్న తరుణంలో గత ప్రభుత్వం చేపట్టలేని బీసీ కుల గణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గనుల సర్వేను చేపట్టాలని శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం చాలా హర్షనీయమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు. కోదాడ పట్టణంలో శనివారం ఆయన మాట్లాడుతూ..కుల గణన వలన బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, విద్యా, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలలో న్యాయం జరుగుతుంది అన్నారు. దామాషా ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ తిరిగే అవకాశం ఉంటుందని, బీసీ జనాభాలో ఇంకా వెనుకబడిన బీసీ వర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యత పెరుగుతుంది

అన్నారు. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి బీసీ వర్గాలకు ఖర్చు చేయడం వలన ఆర్థిక వెసులుబాటు కల్పించడం జరుగుతుందని, కుల గనన సర్వే చేపట్టాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గానికి ,ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

సబ్బండ వర్గాల ఆశాదీపం కేసీఆర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

సబ్బండ వర్గాల ఆశాదీపం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు .శనివారం కెసిఆర్ 70 వ జన్మదినం సందర్భంగా పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ఆధ్వర్యంలో 1000 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి దేశానికి దిక్సూచిగా తెలంగాణను తీర్చిదిద్దిన మహ నీయుడని కొనియాడారు. అనంతరం భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ వేడుకలలో గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్

చింతలపాటి భరత్ మహాజన్, పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, జిల్లా నాయకులు బత్తుల రమేష్, సుంకరి రమేష్ ,గోనె అశోక్ ,ఇతరులు పాల్గొన్నారు

నారాయణ విద్యార్థిని శ్రీనిధిని అభినందించిన కలెక్టర్

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

చిన్న వయసులో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థిని శ్రీనిధిని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఈవో దుర్గాప్రసాద్ లు అభినందించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌లు విద్యార్థిని శ్రీనిధిని అభినందించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు ను వారి చేతుల మీదుగా అందజేశారు. సుభాష్ నగర్ లోని నారాయణ పాఠశాలకు చెందిన శ్రీనిధి పిపి-1 విద్యార్థిని, పిన్న వయసులోనే 28 భారతీయ రాష్ట్రాల రాజధానులు, 9 జాతీయ చిహ్నాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, గాయత్రి మంత్రం, గణితంలో రెండో ఎక్కాలను చదవడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించిందన్నారు. చిన్న వయసులో ఇలాంటి రికార్డ్స్ సాధించినందుకు విద్యార్థిని శ్రీ నిధి మేధాశక్తిని కలెక్టర్, డీఈఓ అభినందించారు. మునుముందు ఇలాంటి రికార్డులు సొంతం

చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల తెలంగాణ జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ జ్యోష్ణ, విద్యార్థిని తల్లిదండ్రులు వెంకటేష్, సుష్మ రాణి తోపాటు పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.తుకారాం శనివారం నిజామాబాద్ కు హాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లాకు కొత్తగా రెండు సివిల్ కోర్టులు మంజూరయ్యాయి. కొత్తగా ఏర్పాటైన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి(అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి), ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి(ఐదో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్) కోర్టులను హైకోర్టు న్యాయమూర్తి ఎన్.తుకారాం జిల్లా కోర్టుల భవన సముదాయంలో ప్రారంభించారు. ముందుగా ఆయన స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకోగా, జిల్లా జడ్జి కె.సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు డీసీపీ జయరాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్, అదనపు కలెక్టర్లతో హైకోర్టు న్యాయమూర్తి అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు. అంతకు ముందు ఆయన పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రజలకు మంచి నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యగా ముందస్తు చర్యలు తీసుకోవాలని మహబూబ్నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ సూచించారు. శనివారం రాంరెడ్డిగూడెం పెద్ద ఉన్న పంపింగ్ రిజర్వాయర్, ఫిల్టర్ బెట్స్ మరియు మోటారను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. రాబోయే వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ఏర్పట్లు చేసుకోవాలని, రిపేర్లు ఏవైనా ఉంటే ఇప్పుడే చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ , మున్సిపల్ కమిషనర్ డి. మహేశ్వర్ రెడ్డి , ఎంఈ బస్వరాజు మరియు మున్సిపల్ కౌన్సిలర్ బృందం పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యానికి రెండు చుక్కలు

నూతనకల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

మండల కేంద్రంలోని సర్కార్ దావఖానలో పల్స్ పోలియో ఎన్ డిడి ప్రోగ్రాం పై మండల టాస్క్ ఫోర్స్ అధికారులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యాధికారి అశ్రిత రెడ్డి మాట్లాడుతూ పుట్టిన పసిబిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండలంలో పాఠశాలలు, ప్రధాన కూడళ్ళు ఆశా వర్కర్లు చుక్కల మందు పంపిణీలో సహకరించాలని అన్నారు.ఈనాటి కార్యక్రమంలో జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎస్సిఎస్ చైర్మన్ నాగం జయసుధ,ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు ,నూతనకల్, మద్దిరాల మండల సూపర్వైజర్లు, పీహెచ్ఎన్ ,హెల్త్ సూపర్వైజర్, పీహెచ్సీ సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ ఇన్స్పెక్టర్ సైదులును కలిసిన కాంగ్రెస్ నాయకులు

నూతనకల్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

నూతనకల్ పోలీస్ ఠాణ సబ్ ఇన్స్పెక్టర్‌గా జూకూరి సైదులును శనివారం కాంగ్రెస్ మండల నాయకులు, వివిధ కుల సంఘ ప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సైను పూల బొకే ,సాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సైదులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ సమన్వయం జరిగేలా చూస్తానని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, జాంగిర్, పోలీస్ సిబ్బంది ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కోదాడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- కెసిఆర్ ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలి....
- మాజీ ఎమ్మెల్యే, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను కోదాడ పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కెసిఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. కెసిఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే, పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. విద్య వైద్యం వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్ర భాగాన తెలంగాణ నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాల వారసుడు పొన్నం

- పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు కరీంనగర్

కరీంనగర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
రాష్ట్ర శాసనసభలో సమగ్ర కుల గణనకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తీర్మానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అభినందనలు తెలియజేస్తూ నేడు నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదుట గల జ్యోతిభా పూలే విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, పట్టణ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీల ఆరాధ్య దైవం అయిన పూలే విగ్రహానికి పాలాభిషేకం చేయడంతో పాటు టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, జిల్లా, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పూలే ఆశయాల వారసుడు పొన్నం

ప్రభాకర్ , స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం ఆరోజు పార్లమెంట్లో కొట్లాడిన పొన్నం ప్రభాకర్ నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు, అనంతరం తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా చేసిన కృషితో అసెంబ్లీలో ఏకగ్రీవంగా బీసీ కుల జన గణన బిల్లుకై ఏకగ్రీవంగా తీర్మానించడం తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీన వర్గాల ఆశయాలను అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం గర్వకారణం.గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో జరగని బీసీల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండో అసెంబ్లీ సమావేశంలోనే పొన్నం ప్రభాకర్ చిత్తశుద్ధితో రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో బంగారు బాట వేయడం జరిగింది. రాహుల్ గాంధీ జోడోయాత్రలో ఇచ్చిన మాట నిలబెడుతూ జనాభాలో మేమెంత మాకెంతా అనే నినాదాన్ని నిజం చేస్తూ బీసీ కుల జన గణనకు తీర్మానం చేయడం గర్వించదగ్గ విషయమని వారు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల బీసీల హృదయాల్లో తెలంగాణ పూలేగా పొన్నం ప్రభాకర్ నిలిచిపోనున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల సుజిత్ కుమార్,శ్రావణ్ నాయక్, రామిడి రాజిరెడ్డి, బాల బద్రి శంకర్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, హస్తపురం రమేష్, గంగుల దిలీప్, నెల్లి నరేష్,వెన్నమ రజిత రెడ్డి,జ్యోతి రెడ్డి, హస్తపురం తిరుమల,మాలోతు మహాలక్ష్మి, స్వప్నశ్రీ, పొలాస వాసు, కటకం కృష్ణ, ఆంజనేయులు గౌడ్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల వాసికి జీర్ణ్ పురస్కారం

మల్యాల, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
జాన్స్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పురస్కారాన్ని 2024 గాను మల్యాల మండల కేంద్రానికి చెందిన గాజుల మల్లేశం కు అందించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావు పేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్మెడ లక్ష్మినరసింహరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, జాన్స్ సమగ్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సిరిసేడు శివాలయం చైర్మన్‌గా కొండ విజయ్ ఏకగ్రీవ ఎన్నిక

- ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి చెందాలి
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామనికి చెందిన శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా కొండ విజయ్ ని ఏకగ్రీవంగా శనివారం ఎన్నిక చేస్తూ నియామకపు పత్రాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అందజేశారు.. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిటీకి సూచించారు..అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ నియామకం చేసిన నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కి, సిరిసేడు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు...ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా గన్ను శ్రీకాంత్, ఆలయ ధర్మకర్తలుగా మురహరి నరేందర్, రేనుకుంట్ల సారయ్య, కోడం రజిత-



శ్రీనివాస్, వేముల సుధాకర్ రెడ్డి, జిల్లెల్ల దేవేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలి రామారావు, ఇల్లందకుంట మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్గర్ పాషా, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్, భోగం సాయి రాం, చలపతి,కురిమిండ్ల చిరంజీవి,మరిగిద్ద మొగిలి,కొక్కుల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి...

- పెండింగ్ కేసులను త్వరగా విచారణ చేపట్టాలి.
- సిబ్బందికి సూచనలు సలహాలు చేసిన ఎసిపి శ్రీనివాస్

జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను శనివారం హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్ జీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి కేసుల పురోగతిలో తీసుకోవాల్సిన పలు విషయాలపై మాట్లాడి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను ఎంక్వయిరీ చేసి తగిన కేసులను నమోదు చేయాలని ప్రజల పట్ల సముచిత భావన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట సిఐ వరగంటి రవి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బూట్లు, సాక్సులు పంపిణీ

కరీంనగర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని నగరంలోని గర్ల్స్ కాలేజ్ పక్కన ఉన్నటువంటి అనాథ పిల్లల స్కూల్‌లో నగర మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో ఉన్న విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ పద్నాలుగు సంవత్సరాలు ఉద్యమకారుడిగా, పది సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రాంతానికి ఎనలేని కృషి చేసిన కెసిఆర్ జన్మదిన సందర్భంగా పిల్లలకు ఉపయోగపడే బూట్లు సాక్సులను పంపిణీ చేసి పిల్లలకు అందించడం జరిగింది.కేసీఆర్ ముఖ్యమంత్రిగా పని చేసిన పది సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలకు ఏది అవసరమో తెలుసుకొని మరి సేవ చేసినటువంటి మహనీయుడు కేసీఆర్ వారి డెబ్బై వ పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తూ వారు ఇలాంటి జన్మదిన మహోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలను, అష్ట ఐశ్వర్యాలను, సంపూర్ణ ఆయుష్షును ఇవ్వాలని కోరుకోవడం జరిగింది. రానున్న రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే

విధంగా శక్తిని ప్రసాదించాలని కెసిఆర్ ద్వారానే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష తెలంగాణ ప్రజలకు కేసిఆర్ అవసరం ఎల్లప్పుడూ ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, మైకేల్ శ్రీనివాస్, ఎస్ కే యూసుఫ్, పెండ్యాల మహేష్, కింసారం తిరుపతి, కొత్తకొండ శ్రవణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై సిసిఎస్ పోలీసుల ఆకస్మిక దాడి

జగిత్యాల, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)

ధర్మపురి స్టేషన్ పరిధిలోని తుమ్మనాల గ్రామ శివారులో రహస్యంగా గుడుంబా స్థావరాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్లు వారి సిబ్బంది తో కలిసి శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గుడుంబా తయారీ కోసం నిల్వ ఉంచిన ముడి పదార్థాలు,13 లీటర్స్ ల గుడుంబా, ఇతర సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. అక్కడ లభించిన నాటుసారా ముడి సరుకులు, డ్రమ్ములు వస్తువులన్నింటిని పూర్తిగా ధ్వంసం చేసి, విచారణ నిమిత్తం ధర్మపురి పోలీసులకు అప్పగించినట్లు సిసిఎస్ పోలీసులు వెల్లడించారు.

సమ్మక్క-సారలమ్మ ప్రాంగణాన్ని సందర్శించిన వొడితల ప్రణవ్

జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
వీణవంక మండలం చల్లూరు (ఇప్పలపల్లె) గ్రామంలో సమ్మక్క-సారలమ్మ జాతర జరిగే ప్రాంగణాన్ని సందర్శించి,ఏర్పాట్లను పరిశీలించి, జాతర యొక్క పోస్టర్‌ను ఆవిష్కరించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పాలకవర్గం చూసుకోవాలని ప్లాస్టిక్ కవర్స్ తీసుకొని రాకుండా

భక్తులకు అవగాహన కల్పించాలని పాల్కవర్గానికి సూచించారు.. సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మల్యాల, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను మల్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, మండల కోఆప్షన్ సభ్యులు అజర్ సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు, మధుసూదన్ రావు పార్టీ మండల

అధ్యక్షులు జనగం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు మిట్టపల్లి సుదర్శన్, బద్దం తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు ఎడిపల్లి అశోక్ భూపతి రెడ్డి,గుడిసె రవి తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ జీవన్ రెడ్డి సేవలు అభినందనీయం

- బదిలీపై వెళ్లిన ఏసీపీని సన్మానించిన సిపి అభిషేక్ మొహంతి

జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
హుజురాబాద్ ఏసీపీ గా విధులు నిర్వహించిన యల్ జీవన్ రెడ్డి ని కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి శుక్రవారం కరీంనగర్ కమిషనరేట్ కార్యలయంలో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిది అని డ్యూటీ విషయంలో ఎన్నో రకాల ఒత్తిడిలు ఉన్నప్పటికీ కర్తవ్యాన్ని మరవకుండా వృత్తికి న్యాయం చేయడమే నిజమైన పోలీస్ లక్ష్యమని అలాంటి వ్యక్తి ఏసిపి జీవన్ రెడ్డి అని ఆయన అన్నారు.గడిచిన 7 నెలలో ఏసీపీ యల్ జీవన్ రెడ్డి ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేసి ప్రజలతో

సత్సంబంధాలు కలిగి శాంతి భద్రతల విషయంలో రాజీపడకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తన విధులు నిర్వహించారని సిపి ఈ సందర్భంగా ఏసీపిని కొనియాడారు.ఎందరో భూకబ్జాదారులను, రౌడీషీటర్లను అక్రమంగా రేషన్ బియ్యం దంతా చేస్తున్న ఎంతోమందిని అరెస్టు చేసి కేసులు నమోదు చేయడంలో జీవన్ రెడ్డి తన ప్రత్యేకతను చాటుకున్నారని వారు అన్నారు. బాధితుల నుంచి రోజూ వస్తున్న ఫిర్యాదులు స్వీకరిస్తూ నేరుగా పిటిషనర్లతో మాట్లాడి తక్షణమే న్యాయం చేశారని అన్నారు.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చాకచక్యంగా వ్యవహరిస్తూ పోలీస్ సిబ్బందిని ఎప్పటికప్పుడు సంసిద్ధం చేస్తూ శాంతియుతంగా ఎన్నికలు జరగడానికి కృషి చేశారని అన్నారు.. అనంతరం ఏసీబీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ పరిధిలో తన విధుల పట్ల సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు..అభినందించిన సిపి అభిషేక్ మహంతి కి కమిషనరేట్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వెల్గటూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
మాజీ ముఖ్యమంత్రి,తెరాస అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఎండపల్లి,వెల్గటూర్ మండల కేంద్రాల్లో తెరాస శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఎండపల్లి మండల కేంద్రంలో తెరాస పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్,వెల్గటూర్ లో తెరాస పార్టీ మండల అధ్యక్షుడు చల్లురీ రామ్ చందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్ ఆధ్వర్యంలో కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రధాన కూడళ్లలో కేక్ కట్ చేసి,మిఠాయిలు,పండ్లు పంచి పెట్టారు.తెలంగాణ సాధించిన యోధుడు,అభివృద్ధి ప్రదాత కేసిఆర్ అని కొనియాడారు.ఆయురారోగ్యాలతో కేసిఆర్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని తెరాస శ్రేణులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో గుండ జగదీశ్వర్,వెంకటేష్,రవి, రియాజ్,సతీష్,తిరుపతి,చంద్ర రెడ్డి,భాస్కర్,పల్లేర్ల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కరీంనగర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
కారణజన్ముడు ఉద్యమ రథసారథి బంగారు తెలంగాణ నిర్మాత అపర భగీరథుడు మన ప్రియతమ తెలంగాణ తొలిముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా తెలంగాణ చౌక్ లో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో 70వ జన్మదినం పురస్కరించుకొని 70 కేజీల భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ పూల పండ్ల మొక్కల పంపిణీ చేసిన నగర మేయర్ వై. సునీల్ రావు కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ . ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీయే రాజ మార్గం

- ఎస్సై కిరణ్ కుమార్ గౌడ్

మల్లాపూర్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
మల్లాపూర్ మండలం నూతన ఎస్సైగా కిరణ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగరాదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, పిల్లలని గజాయి వంటి మత్తు పధార్థాలకు అలవాటు కాకుండా పేరెంట్స్ కనిపెడుతూ ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో సీసీ క్యామరలు ఏర్పాటు చేసుకోవాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, గంజాయి పడుతూ ఎవరైనా కనిపిస్తే పోలిస్ వారికి సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా చట్ట వ్యతిరేకమైన కార్యకలపాలు చేయకూడదని , అలా చేస్తే చట్ట రిత్య తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజీయే రాజ మార్గమని ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు. మండలం లో శాంతి భద్రతల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్)
క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఈ నెల 7 నుండి 14 వరకు న్యూ ఢిల్లీ మూడవ ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్ లో విజేత లయిన విద్యార్థులను అభినందించారు. ఈ పోటీలలో జిల్లాకు చెందిన ఎం.సాయి సృజన్, ఏ.హర్షిత్ లు బంగారు మెడల్స్ సాధించారని, సారంగాపూర్ మండలం కె జి బి వి స్కూల్ కు చెందిన డి. నిత్య, డి. రిష్మిత, ఎస్.సుప్రియ, అన్సుమిత్ర రజిత పథకాలు సాధించారని, బగ్గరం మండలం జడ్ పి హెచ్ సి పాఠశాలకు చెందిన ఎన్.హరీష్, రాయికల్ మండలం కు చెందిన పి.కృష్ణ కాంస్య పథకాలను సాధించారని తెలిపారు. క్రీడల్లో రాణించి ఇంటర్నేషనల్ టోర్నమెంట్ లలో జిల్లాకు ఖ్యాతిని తీసుకురావడం అభినంద నీయమని అన్నారు. విద్యార్థులకు నేర్పించిన కోచ్ లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు సి.రామాంజ నేయులు, సహాయ కోచ్ ఎం.రమేష్ లు పాల్గొన్నారు.

అన్వేషి

రోజూ ఒక కప్పు ఇది తాగితే..

కీళ్ల నొప్పులు తగ్గడమే కాదు... ఇమ్యూనిటీ కూడా..

బోన్ బ్రాత్.. అంటే ఎముకలను ఎక్కువసేపు ఉడకబెట్టి చేసే సూప్ లాంటిది. సాధారణంగా చికెన్, బీఫ్, చేపలు, కూరగాయలు, మూలికలను నీటిలో వేసి.. 12 గంటల నుంచి 48 గంటల పాటు చిన్న మంట మీద ఉడకబెడతారు. ఇలా నెమ్మదిగా మరిగే ప్రక్రియలో ఎముకలు, కణజాలాలలోని వివిధ ప్రయోజకరమైన పోషకాలు నీటిలోకి విడుదల అవుతాయి. బోన్ బ్రాత్ తీసుకోవడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.

బోన్ బ్రాత్‌లో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్, కొల్లాజెన్ వంటి పోషకాలు పుష్కలంగాఉంటాయి. ఇది మన శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది.

కీళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది..

బోన్ బ్రాత్‌లో కొల్లాజెన్, జెలటిన్ పుష్కలంగా ఉంటాయి. కొల్లాజెన్, జెలటిన్ కీళ్ల స్థితిస్థాపకతను నిర్వహించడానికి, కీళ్ల నొప్పులను తగ్గించడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. కీళ్లనొప్పులు, కీళ్ల సంబంధిత సమస్యలతో బాధపడేవారికి ఇది ఎంతో సహాయపడుతుంది. బోన్ బ్రాత్‌లో ఉండే.. కాల్షియం, మెగ్నీషియం ఎముకలను కూడా ఆరోగ్యంగా, బలంగా ఉంచుతాయి.

జీర్ణక్రియ ఆరోగ్యానికి మేలు చేస్తుంది..



బోన్ బ్రాత్‌లోని జెలటిన్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది, దాని పనితీరును ప్రోత్సహిస్తుంది. లీకీ గట్ సిండ్రోమ్ సమస్యకు చెక్ పెట్టడానికి బోన్ బ్రాత్ తోడ్పడుతుంది.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది..

బోన్ బ్రాత్‌లో అమైనో యాసిడ్స్, ఇత సమ్మేళనాలు ఉంటాయి. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. బోన్ బ్లాత్‌లో ఉండే.. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి.

చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..

బోన్ బ్రాత్‌లోని కొల్లాజెన్, ఇతర సమ్మేళనాలు ఆరోగ్యకరమైన చర్మం, జుట్టు, గోళ్లను నిర్వహించడానికి సహాయపడతాయి. కొల్లాజెన్ చర్మాన్ని ఆరోగ్యాంగా ఉంచడానికి, వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా రక్షించడానికి సహాయపడుతుంది

కొలెస్ట్రాల్ కరిగించి..

ఈ రోజుల్లో అధిక కొలెస్ట్రాల్ కారణంగా చాలామంది ఇబ్బందిపడుతున్నారు. మితిమీరిన తిండి, జంక్ ఫుడ్, శారీరక శ్రమ లేకపోవడం, లైఫ్‌స్టైల్ మార్పులు, ఒత్తిడి, నిద్రలేమి వంటి కారణాల వల్ల.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌లు పెరుగుతున్నాయి. బాడీలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువైతే.. గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ వంటి తీవ్ర అనారోగ్యాల ముప్పు పెరుగుతుంది. మీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. మన ఆహారంలో మార్పులు చేసుకుంటే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు.

బెర్రీలు..

బ్లాక్‌బెర్రీస్, రాస్పబెర్రీస్, క్రాన్‌బెర్రీస్, బ్లూస్, స్ట్రాబెర్రీల్లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. వీటినిలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. శరీరంలో మంటను తగ్గిస్తాయి. అంతేకాదు, వీటిలోని ఫైబర్.. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. బెర్రీలలోని పోషకాలు రక్తంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. మంచి కొలెస్ట్రాల్.. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి.

వంకాయ..

గుత్తివంకాయ కూర అంటే.. ష్టపడనివారుండరు. వంకాయ రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తోడ్పడతాయి. వీటిలోని కరిగే ఫైబర్ మెండుగా ఉంటుంది. వంకాయలో ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బీ3, బీ6, బీటా కేరోటిన్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పోషకాలు.. గుండెపోటు, స్ట్రోక్ ముప్పును తగ్గిస్తాయి.

అవకాడో..

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రచురించిన ఓ పరిశోధన ప్రకారం, ప్రతిరోజూ అవకాడో తింటే.. రక్తంలో పేరుకున్న చెడు కొలెస్ట్రాల్ కరుగుతుంది. ఈ పండ్లలో మనిషికి అవసరమయ్యే కొవ్వు మాత్రమే ఉంటుంది. ఈ పండ్లను భోజనంతోపాటు తీసుకుంటే కడుపు నిండటంతోపాటు అనవసర కొవ్వులు పేరుకుపోకుండా నిలువరిస్తుంది. అవకాడోలో విటమిన్ ఈ ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ని ఆక్సిడేషన్ చేస్తుంది. అధ్యయనాల ప్రకారం, రోజూ అవకాడోలను తినడం వల్ల ఆక్సిడైజ్డ్ కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి.

యాపిల్స్..

మన శరీరానికి కావవలసిన పోషక పదార్థాలు ఆపిల్ పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి యాపిల్స్ మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫైబర్, విటమిన్ సి, పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, ఫోలేట్, బీటా కెరోటీన్, విటమిన్ కె తదితర పోషకాలు మన శరీరానికి సంపూర్ణ పోషణను అందిస్తాయి. యాపిల్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తోడ్పడతాయి. యాపిల్స్ రోజూ తింటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు.

బెండకాయ..

బెండకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ప్రొటీన్లు , క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్, విటమిన్ ఎ, విటమిన్‌బి1, బి2, బి3, బి9, విటమిన్‌సి, విటమిన్‌ఇ, విటమిన్‌కె వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. బండకాయలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటమే కాకుండా, కరిగే, కరగని ఫైబర్ మెండుగా ఉంటాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ కరిగించడానికి తోడ్పడతాయి.

ఐసీఐసీఐ బ్యాంక్ శుభవార్త..

వడ్డీ రేట్లు పెంపు.. నేటి నుంచే అమలులోకి!

దేశీయ ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్ తాజాగా కీలక ప్రకటన చేసింది. డిపాజిట్లు చేసే తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ.2 కోట్ల లోపు ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు తెలిపింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లు ఫిబ్రవరి 17, 2024 నుంచే అమలులోకి వచ్చినట్లు వెల్లడించింది. ఈ సవరణ ద్వారా సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ అందిస్తున్నట్లు తెలిపింది. అలాగే జనరల్ కస్టమర్లకు వడ్డీ రేటు గరిష్ఠంగా 7.20 శాతానికి పెరిగినట్లు తెలిపింది.

ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం.. డొమెస్టిక్ ఎఫ్‌డీ ఖాతా తెరిచేందుకు కనీస డిపాజిట్ అమౌంట్ రూ.10 వేలుగా ఉంది. జనరల్ కస్టమర్లతో పోలిస్తే సీనియర్ సిటిజన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. దీంతో స్పెషల్ టెన్యూర్ పై సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ లభిస్తోంది. తాజా సవరణ తర్వాత ఈ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఏ టెన్యూర్ పై ఎంతిస్తోందో తెలుసుకుందాం.

7 రోజు నుంచి 29 రోజుల టెన్యూర్ పై జనరల్ కస్టమర్లకు 3 శాతం వడ్డీ అందిస్తోంది.
30 రోజుల నుంచి 45 రోజుల టెన్యూర్ ఎఫ్‌డీలపై 3.5 శాతం వడ్డీ అందిస్తోంది.
46 రోజుల నుంచి 60 రోజుల టెన్యూర్ పై 4.25 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.
61 రోజుల నుంచి 90 రోజులకు 4.50 శాతం, 91 రోజుల నుంచి 184 రోజుల వరకు 4.75 శాతం వడ్డీ అందిస్తోంది.
185 రోజుల నుంచి 270 రోజుల వరకు 5.75 శాతం వడ్డీ అందిస్తోంది.
271 రోజుల నుంచి ఏడాది లోపు టెన్యూర్లకు 6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.
ఏడాది నుంచి 389 రోజులకు 6.70 శాతం, 390 రోజుల నుంచి 15 నెలలలోపు 6.70 శాతం వడ్డీ అందిస్తోంది.
15 నెలల నుంచి 18 నెలల లోపు డిపాజిట్లపై 7.20 శాతం వడ్డీ ఇస్తోంది.
18 నెలల నుంచి 2 ఏళ్లలోపు డిపాజిట్లపై 7.20 శాతం, 2 ఏళ్ల నుంచి మూడేళ్లలోపు వాటికి 7 శాతం ఇస్తోంది.
3 ఏళ్ల నుంచి 5 ఏళ్లకు 7 శాతం, 5 ఏళ్ల నుంచి 10 ఏళ్ల మెచ్యూరిటీ డిపాజిట్లకు 6.90 శాతం ఆఫర్ చేస్తోంది.
5 ఏళ్ల టెన్యూర్ గల ట్యాక్స్ సేవింగ్స్ డిపాజిట్లకు 7 శాతం వడ్డీ అందిస్తోంది.

వచ్చే వారం 4కంపెనీల ఐపీవోలు..

రూ.2000 కోట్ల సమీకరణ.. 7 కంపెనీల లిస్టింగ్‌లు

నినాదం నిఖార్సైన జర్నలిజం మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపీఓల సందడి కొనసాగుతోంది. అనుకూల పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడాది పొడవునా ఇదే ధోరణి కొనసాగే అవకాశం ఉంది. పబ్లిక్ ఇష్యూలకు వస్తున్న కంపెనీలు లిస్టింగ్ గెయిన్స్ అందిస్తున్న క్రమంలో ఇన్వెస్టర్లు సైతం కొత్త ఐపీఓల కోసం వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో వచ్చే వారం మరో 4 కంపెనీలు ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్స్ సబ్‌స్క్రిప్షన్స్ కి వస్తున్నాయి. మెయిన్ బోర్డు కేటగిరీలో చూసుకుంటే జునిపెర్ హోటల్స్, జీపీటీ హెల్త్ కేర్ రూ.2 వేల కోట్లు సమీకరించే లక్ష్యంతో ఐపీఓకు వస్తున్నాయి. స్మాల్ క్యాప్ కేటగిరీలో జెనిత్ డ్రగ్స్, డ్రీమ్ రోల్ టెక్ ఐపీఓలు సబ్‌స్క్రిప్షన్స్ కి వస్తున్నాయి. మరోవైపు.. గత వారం ఐపీఓ సబ్‌స్క్రిప్షన్స్ కి వచ్చిన విభోర్ స్టీల్ సహా మరో ఆరు ఎస్ఎంఈ సెగ్మెంట్ కు చెందిన కంపెనీలు వచ్చే వారమే లిస్టింగ్ కు వస్తున్నాయి. హయత్ బ్రాండ్‌పై హోటల్స్ వ్యాపారం నిర్వహిస్తున్న జునిపెర్ హోటల్స్ సంస్థ ఐపీఓకు వస్తోంది. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ఉంటుంది. రూ.1800 కోట్లు సమీకరించనుంది. రూ.10 ఫేస్ వాల్యూ కలిగిన ఫ్రెష్ షేర్లను జారీ చేస్తోంది. ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ రూ.342- 360 గా నిర్ణయించింది.

ఐటీకి ఏకంగా రూ. 21 లక్షల కోట్ల ఆదాయం..

ఉద్యోగుల సంఖ్య ఎన్ని లక్షలో తెలుసా?

దేశీయ ఐటీ పరిశ్రమ ఆదాయం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3.8 శాతం పెరిగి 254 బిలియన్ డాలర్లకు భారత కరెన్సీలో ఇది రూ. 21లక్షల కోట్లకు చేరే అవకాశం ఉన్నట్లు పరిశ్రమ సంఘం నాస్కామ్ అంచనా వేసింది. కిందటి ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ ఆదాయం 244.60 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ.20.30 లక్షల కోట్లు) ఉంది. హార్డ్‌వేర్ ఇండస్ట్రీని మినహాయిస్తే.. పరిశ్రమ ఆదాయం 199 బిలియన్ డాలర్లు (రూ.16.50 లక్షల కోట్లు) నమోదు కావొచ్చని తెలిపింది. 2022-23 తో చూస్తే 3.3 శాతం ఎక్కువ అని వెల్లడించింది. ఐటీ ఇండస్ట్రీ దేశీయ ఆదాయం 51.4 బిలియన్ డాలర్ల నుంచి 5.9 శాతం మేర పెరిగి 54.4 బిలియన్ డాలర్లకు చేరుతుందని పేర్కొంది.

2023-24లో మొత్తం ఎగుమతుల ఆదాయంలో ఇంజినీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ రంగం వాటానే 48 శాతంగా ఉంటుందని వార్షిక సమీక్షలో నాస్కామ్ అంచనా వేసింది. అంతర్జాతీయంగా 2023లో సాంకేతికతపై కంపెనీల కేటాయింపులు 50 శాతంగా, ఒప్పందాలు 6 శాతం తగ్గినా.. ఐటీ రంగ ఆదాయం 3.8 శాతం వృద్ధిని అంచనా వేయడం గమనార్హం.

2022-23 ఆర్థిక సంవత్సరం ఆదాయంతో పోలిస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9.3 బిలియన్ డాలర్లు (రూ. 77,200 కోట్ల) వరకు ఆదాయం పరిశ్రమ పెంచుకోనుందని తెలిపింది నాస్కామ్. 2023-24లో టెక్ ఇండస్ట్రీ నికరంగా 60 వేల ఉద్యోగాల్ని ఇచ్చిందని.. దీంతో మొత్తం ఐటీ ఇండస్ట్రీలో సిబ్బంది సంఖ్య 54.30 లక్షలకు చేరిందని తెలిపింది.

ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ విభాగాల్లో మరికొన్ని నియామకాలు చోటు చేసుకుంటున్నట్లు వెల్లడించింది. ఎగుమతులతో ఆదాయం నెమ్మదించినా.. దేశీయంగా ఐటీ రంగ ఆదాయం గణనీయంగా పెరగడం సంతోషకరం అని నాస్కామ్ ప్రెసిడెంట్ దేవ్‌జానీ ఘోష్ తెలిపారు. ప్రభుత్వం సహా ఐటీ వ్యయాలు పెరగడమే దీనికి నేపథ్యం అని పేర్కొన్నారు.

కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోతున్నట్లు ప్రచారం ఉన్నా.. దేశీయ ఐటీ ఇండస్ట్రీలో ఏడాది కిందటితో చూస్తే ఉద్యోగాల కల్పన పెరిగిందని వెల్లడించారు.

కాట్నపల్లిలో ఉచిత వైద్య శిబిరం
-126 మంది గ్రామస్తులకు బీపీ,షుగర్ రక్త పరీక్షలు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్):
మండలంలోని కాట్నపల్లి గ్రామంలో పి హెచ్ సి గర్రెపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుదీప్ ఆధ్వ ర్యంలోఉచితవైద్యశిబిరం నిర్వహించారు.ఈ కా ర్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రఘుపతిరెడ్డి,డాక్టర్ పరహామక్నూన్,యునాని డాక్టర్ మారుతీ,గ్రామపంచాయతీ కార్యదర్శి శం కర్,సూపర్వైజర్ వెంకట రెడ్డి,రోజా ఏఎన్ఎం క విత,భారతి ఆశాలు,లావణ్య,విజయ,కవిత పా ల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 126 మం ది గ్రామస్తులకు బీపీ,షుగర్ రక్త పరీక్షలు నిర్వ హించి,అవసరం ఉన్నవారికి ఉచితంగా మందు లు పంపిణి చేశారు.

ఘనంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు

మంథని ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
ముత్తారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మంథని నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ముత్తారం మండలం కేంద్రంలోని మచ్చపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముత్తారం మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్కూల్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం %దీ=నా% పార్టీ అధ్యక్షులు పొత్తుపెద్ది కిషన్ రెడ్డి ఎంపీపీ జక్కుల ముత్తయ్య. వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజు రెడ్డి రైతు సమన్య సమితి అధ్యక్షులు అత్తే చంద్రమౌళి మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ తెలంగాణ జాగృతి పెద్దపెల్లి జిల్లా కో కన్వీనర్ తిత్తుల శ్రీనివాస్ దర్యాపుర్ గ్రామ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాసు గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ నేరెళ్ల రమేష్ మాదాసి రమేష్ జంగటి వెంకట్ రెడ్డి ముత్తారం మండలం అధికార ప్రతినిధి భేద సంపత్ ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ జాతీయ సమావేశంలో పాల్గొన్న యాదవులు

ధర్మారం ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
అఖిల భారత యాదవ మహాసభ రెండు రోజుల జాతీయ సమావేశాలు మధ్యప్రదేశ్ రాష్ట్రము లోని భూపాల్ లో జరిగాయి ఇట్టి సమావేశంలో మొదటి రోజైన దేశం లోని అన్ని రాష్ట్ర లా నుండీ పదదికారులు పాల్గొన్నారు ఇట్టి సమావేశంలో దేశ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న యాదవుల సమస్యలపై పార్టీలకు అతీతంగా చర్చించారు యాదవులు రాజకీయంగా ఎదగడానికి అయా ప్రాంతాలను బట్టి అక్కడి పరిస్థితులకు అనుగుణంగా పార్టీలలో ఎదగాలని ఆయా రాష్ట్ర లా ప్రతినిధులు సూచించారు. తెలంగాణ నుండీ జాతీయ ప్రధాన కార్యదర్శి అర్ లక్ష్మణ్ యాదవ్ రాష్ట్ర యువత అద్యక్షుడు ఐళబోయిన రమేష్ యాదవ్ జాతీయ కాన్సిల్ ఎక్సిక్యూటివ్ సభ్యులు మహేందర్ యాదవ్ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ల ఆధ్వర్యంలో తెలంగణకు చెందిన పధదికారులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రవీందర్ యాదవ్ స్టేట్ వర్కింగ్ ప్రెసడెంట్ చింతల రవీందర్ యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీ హరి యాదవ్ యూత్ కో ఆర్డినేటర్ యశ్వంత్ రాజ్ గొడుగు రాజ కొమురయ్య జంగ మహేందర్ యాదవ్ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ మామిడి ఐలయ్య రెబ్బటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన గోదావరిఖని ఏసిపి
-సమ్మక్క గద్దెలను సందర్శించిన గోదావరిఖని ఏసీపీ
-రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇతర శాఖ అధికారులతో సమావేశం

గోదావరిఖని ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):

ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని గోదావరిఖని ఏసీపీ రమేష్ స్పష్టం చేశారు. ఈరోజు అంతర్గం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎం.ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్ లో ఫైఫ్ ఎస్ , ఫంక్షన్ వర్టికల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో వర్టికల్స్ వారిగా వారి విధులు అడిగి తెలుసుకొన్నారు.అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోలివాడ గోదావరి నది సమీపంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రదేశాన్ని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, రామగుండం సీఐ టి.ప్రవీణ్ కుమార్ , ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... రాబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లు, దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగాకుండా, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, త్రాగు నీటి ఏర్పాట్లు, స్నానాలు ఘాట్ పరశీలన, అక్కడ కావాల్సిన ఏర్పాట్లు, విద్యుత్ లైట్స్, సౌకర్యం, సీసీ కెమెరాలు, వీడియో కెమెరాల ఏర్పాట్లు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, కావాల్సిన వాటిపై అధికారుల, ప్రజా ప్రతినిధులతో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అంతర్గం ఎస్ఐ వెంకట్, రామగుండం ఎం ఆర్ ఓ రాం మోహన్, జాతర టెంపుల్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందేలా కృషి
- విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి
- పాఠశాల పనితీరుపై తల్లిదండ్రులు తమ ఫీడ్ బ్యాక్ అందించాలి
- సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో ఎం.పి.పి.ఎస్ లో నిర్వహించిన పేరెంట్స్, టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సుల్తానాబాద్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై ప్ర త్యేక శ్రద్ధ వహించి విద్యాబోధనఅందిస్తున్నామ ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి,పేరెంట్, టీచ ర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భవిష్య త్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ప్రభు త్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నామని అ న్నారు.పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యే క శ్రద్ధ వహిస్తూ నాణ్యతతో కూడిన విద్య అం దించేలా చర్యలు తీసుకుంటున్నామని,విద్యా ర్థులు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం భవిష్యత్తు లో మంచి స్థానానికి చేరుకునేందుకు పాఠశాల లోని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సై తం కృషి చేయాలని,విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని, పా ఠశాలల్లో విద్యార్థులకు నేర్పే అంశాలను ఇంటి వద్ద పునరావృతం చేసేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ కోరారు. ప్రైవేట్ పాఠశాల లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సైతం విద్యా ర్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన అనుభవం,నైపుణ్యం కలిగిన ఉపా ధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నా రని కలెక్టర్ తెలిపారు. తొలిమెట్టు, ఉన్నతి కార్య క్రమాల ద్వారా ప్రతి విద్యార్థికి పాఠ్యాంశాలు అ ర్థమయ్యే విధంగా ఉన్న తమైన విధానాల ద్వా రా విద్య బోధన చేస్తున్నామని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు సాధన దిశగా కృషి చేస్తున్నామని, ప్రతినెల పెరెంట్, టీ చర్స్ సమావేశం నిర్వహిస్తున్నా మని,ఇందులో తల్లిదండ్రులు తమ ఫీడ్ బ్యాక్ తెలియజేయాల ని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో అను భవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి విద్య అం దించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భో జనం అందిస్తున్నామని,లంచ్ అండ్ లెర్న్ బుధ వారం కార్యక్రమం క్రింద జిల్లా అధికారులంతా ప్ర తివారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి భో జన నాణ్యత పరిశీలిస్తున్నారని కలెక్టర్ అన్నా రు.ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపా యాలను సద్వినియోగం చేసుకోవాలని,ప్రైవే టు పాఠశాలలకు ధీటుగా విద్య అందిస్తూ మెరు గైన ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చి తల్లిదండ్రులు తమ డబ్బు వృ థా చేసుకోవద్దని,ప్రభుత్వ పాఠశాలలకు పిల్లల ను పంపాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం.షేక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సం బంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కనగర్తి జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఓదెల మండలం క నగర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పా ల్గొన్నారు అని ఓదేల మండల ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య తెలియజేశారు. ఈ మేరకు శనివారం నల్గొండ జిల్లా మల్లారెడ్డి గూడెం లో జరుగుతు న్న రాష్ట్ర క్రీడల్లో ఓదెల మండలం దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ కనగర్తి వి ద్యార్థులు పెండెం అభినయ,దొడ్డి వైష్ణవీ లు పా ల్గొని ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు.అలాగే ఇ టీవల ఫిబ్రవరి 12 న పెద్దపల్లి లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కన గర్తి క్రీడాకారులకు పెద్దపల్లి జిల్లా టీమ్ లో చోటు దక్కింది.రాష్ట్ర స్థాయిలో జరిగే కబడ్డీ క్రీడలకు ఎంపికయ్యారని పి ఈ టి శ్రీ విష్ణు తెలిపారు. అ దేవిధంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొం టున్న విద్యార్థులకు క్రీడ నైపుణ్య శిక్షణ ఇస్తున్న పి ఈ టి శ్రీ విష్ణు ను ఓదెల ఎంఈఓ ఆరేపల్లి.రాజయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమే ష్ అభినందించారు. ఈ సందర్భంగా కనగర్తి గ్రా మం నుండి రాష్ట్ర స్థాయి

కబడ్డీ పోటీల్లో పాల్గొన డం గర్వంగా ఉంది అని పంచాయితీ సెక్రెటరీ ముత్యాల సందీప్ క్రీడాకారులకు ప్రత్యేక అభి నందనలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపింది మాజీ సిఎం కేసీఆర్

- తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ అహోరాత్రులు శ్రమించారు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

గోదావరిఖని ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపింది మాజీ సిఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ అహోరాత్రులు శ్రమించారని రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ జాతిపిత.. తెలంగాణ ఉద్యమ రథసారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రామగుండం మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఘనంగా నిర్వహించారు. మెడికల్ కళాశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. నిరుపేద విద్యార్థులకు ప్యాకెట్ మని అందించారు. అశ్రమాల్లో అన్నదానం చేసారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద అంతర్గాం మండలం విల్లెజ్ అంతర్గాం గ్రామానికి చెందిన కాంపెల్లి ఎల్లమ్మకు నూతన గృహాన్ని చందర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతిగడపకు సంక్షేమ పథకాలు చేరాయని అనడంలో అతిశయోక్తి లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ గారు అహోరాత్రులు శ్రమించారని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల తో తెలంగాణ రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే మొదటి స్థానంలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన కెసిఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని చందర్ అన్నారు. పేదింటి పెద్ద కొడుకుగా కెసిఆర్ నిలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పొప్పులను ప్రజల పక్షాన కెసిఆర్ నిలబడి ఉద్యమించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ జన్మదిన పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గం లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా నిరుపేదకు ఇంటిని అందివ్వడం.. పలు స్వచ్ఛంద సేవా సంఘాల ద్వారా పాకెట్ మనీని అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం.. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన కెసిఆర్ నిండు నూరేళ్లు దీవించాలని ఆయన కోరారు. నా చివరి శ్వాస వరకు కెసిఆర్ అడుగుజాడల్లోని నడుస్తానని చందర్ అన్నారు.ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు జడ్పిటిసీ ఆముల నారాయణ కార్పోరేటర్లు పెంట రాజేష్ కుమ్మరి శ్రీనివాస్ రమణ రెడ్డి కల్వచర్ల కృష్ణా వేణీ నాయకులు నడిపెల్లి మురళిధర్ రావు నూతి తిరుపతి పీచర శ్రీనివాసరావు ఆడప శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ సింహచలం రత్నకర్ జహిద్ పాషా దాసరి ఎల్లయ్య పిల్లి రమేష్ గడం నారాయణ జక్కల తిరుపతి అదర్సండే సమ్మారావు అడ్లూరి రాములు ఇరుగురాళ్ల శ్రావన్ వడ్డెపల్లి క్రాంతి చింటూ సట్టు శ్రీనివాస్ సత్తార్ ఖాన్ బుర్ర శంకర్ గౌడ్ ప్రదీప్ స్నప్న లక్ష్మి రమాదేవి సందిప్ తదితరులు పాల్గొన్నారు

జమ్మికుంట పట్టణ సిఐకి శుభాకాంక్షలు తెలిపిన వాసవి క్లబ్ సభ్యులు

- పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి.
- షాపుల ముందు అడ్డగోలుగా అడ్డదిడ్డంగా పార్కింగ్.
- పరిష్కరించి సహకరించాలని కోరిన వ్యాపారస్తులు.
- ప్రజలు వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలి
- సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోండి.
- వ్యాపారస్తులకు సూచించిన సీఐ వరగంటి రవి.

జమ్మికుంట, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
జమ్మికుంట పట్టణ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన వరగంటి రవి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు. జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ ఆధ్వర్యంలో కార్యదర్శి కాసం నాగరాజు కోశాధికారి చిదురాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సీఐని పోలీస్ స్టేషన్లో కలిసి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు శరత్ పట్టణ సీఐ రవికి పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలపై అడ్డగోలుగా అడ్డదిడ్డంగా ఉన్న పార్కింగ్ సమస్యలపై సిఐకి వివరించినట్లు పారు తెలిపారు. ముఖ్యంగా పట్టణంలోని షాపుల ముందు ఆటో డ్రైవర్లు తోపుడు బండ్ల మీద వ్యాపారాలు చేసే పండ్ల వ్యాపారులు అలాగే వివిధ గ్రామాల నుండి వస్తున్న వాహనదారులు షాపుల ముందు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడంతో వేలాది రూపాయల కిరాయిలు చెల్లించి షాపులు నడుపుతున్న యజమానులకు ఇబ్బంది కరంగా మారిందని సక్రమమైన పద్ధతిలో పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసి ఇరువురికి లాభం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని జమ్మికుంట వ్యాపారస్తుల తరఫున సిఐకి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు శరత్ చెప్పిన విషయాలపై స్పందించిన సీఐ తప్పకుండా జమ్మికుంట పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై త్వరలోనే చర్యలు తీసుకుంటానని ఎవరికి ఇబ్బంది కలగకుండా అందరికీ లాభం చేకూరేలా పార్కింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం సిఐ మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపారులు అందరు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏదైనా అవాంఛనీయ ఘటనలు దొంగతనాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు చాలా ఉపయోగపడతాయని కుక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని కాబట్టి నష్టం జరిగిన తర్వాత బాధపడే కన్నా నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవడం చాలా మంచిదని త్వరలోనే వ్యాపారులందర్నీ కలిసి సిసి కెమెరాల ఏర్పాటుపై చర్చిస్తానని వీలైనంతవరకు ఎవరికి వారే తమ షాపుల ముందు కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించారు. పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని పార్కింగ్ విషయంలో ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని మీరు కూడా వ్యాపారస్తులు అర్థం చేసుకొని సక్రమంగా పార్కింగ్ చేసుకోవాలని త్వరలోనే ఆ సమస్యకు పరిష్కారం చూపెడతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు తంగళ్ళపల్లి శ్యామ్ కాసం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

భాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

మంథని ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
ముత్తారం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నూతన బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో లలితను బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోతిరెడ్డి కిషన్ రెడ్డి ఎంపీపీ జక్కుల ముత్తయ్య వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్ రావు నాంసాని సమ్మయ్య ఎంపీ ఓ వేణుమాధవ్ పాల్గొన్నారు.

మహిళలు పిల్లలపై నేరాలు తగ్గించడమే భరోసా సెంటర్ ప్రధాన లక్ష్యం
-ఎస్పి సురేష్ కుమార్.

కొమరం భీం ఆసిఫాబాద్ ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ భరోసా సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ భరోసా సెంటర్ పోలీస్ శాఖ వారి ఉమెన్ సేఫ్టీవింగ్ ఆధ్వర్యంలో కొనసాగుతుందని తెలిపారు. మహిళల భద్రతకు భరోసానిస్తూ బాధిత మహిళలను, పిల్లలను అక్కున చేర్చుకొని కొండంత ధైర్యాన్నిస్తుందని తెలిపారు. మహిళలు పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూడడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలందిస్తుందని ఆయన తెలిపారు. భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఫోక్సో మరియు అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతోపాటు సిడబ్ల్యుసి ద్వారా బాధ్యత మహిళకు ఆశ్రయం కల్పించడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్లో కేసు నమోదు మేదలుకొని చివరి వరకు వెన్నంటి ఉంటూదని అన్నారు. భరోసా సెంటర్ అండగా ఉంటూ బాధిత మహిళలకు పిల్లలకు ఒకే చోట మెడికల్ ,న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకలాజికల్ సమస్యలకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు ఒకే చోటఉండే విధంగా రాష్ట్ర పోలీసు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళలు పిల్లలపై హింసను తగ్గించడమే ఈ భరోసా కేంద్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు యువతులు బాలికలు అన్యాయని గురైనప్పుడు భయపడవద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. నిందితులను చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పీ సదయ్య, సిఐ సతీష్ ,ఎస్ఐ రాజ్యలక్ష్మి, ఆసిఫాబాద్ ,కాగజ్నగర్ షి టీం లో ఇన్చార్జులు సునీత. శ్రీనివాసులు షీ టీం సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట మండలంలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్):
కాసిపేట మండలంలోని యాపలో మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సిసి రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాసిపేట మండల అభివృద్ధికై బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్1కోటి20లక్షల రూపాయల ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు మంజూరు చేయడానికి ఎంతో శ్రమ పడ్డారని అన్నారు.అభివృద్ధి పథంలో కాసిపేట మండలం ముందంజలో ఉండాలని ఎమ్మెల్యే ఈ నిధులు మంజూరు చేయించడం కోసం చేసిన కృషి అభినంద నీయమని ఆయన అన్నారు.కేవలం నియోజకవర్గంలోని మండలాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు వుత్తురి సత్తయ్య,పుస్కూరి వంశీ,అప్పని ప్రభాకర్,మక్కల శ్రీనివాస్,మైదం రమేష్,గోలేటి స్వామి,చారి మహంకాళి పాల్గొన్నారు.

బాధితులకు అండగా.. సీఎం రిలీఫ్ ఫండ్

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

మునిపల్లి ఫిబ్రవరి 17(నినాదం న్యూస్): ఆనరోగ్యంతో బాధపడుతున్న బాధితులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మునిపల్లి గ్రామానికి చెందిన సందీప్ కు అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున ఆపరేషన్ నిమిత్తం సీఎం సహాయ నిధి కింద రూ. 75వేల ఎల్ వో సి దామోదర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ కారణాల చేత అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుంది అన్నారు. బాధ్యత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ త్వరగా రావడానికి కృషి చేసినందుకు కృతజ్ఞత తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజు పటేల్, పరమేశ్వర్, వీరు యాదవ్ ఉన్నారు.

రైతు బాంధవుడు మాజీ సీఎం కేసీఆర్

మరిపెడలో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు..జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు

డోర్నకల్ ఫిబ్రవరి 17(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధకులు భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మరిపెడ మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మానుకోట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటి,రోగులకు పండ్ల పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు.తండాలను గ్రామ పంచాయితీలగా చేసి వాటి రూపురేఖలను మార్చేశారన్నారు.ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.కార్యక్రమంలో లతీఫ్,మక్సూద్ మహిపాల్ రెడ్డి,వస్త్రం, గంధసిరి కృష్ణ,నరసయ్య,భాస్కర్, అలువాలా శ్రీనివాస్, రవి,అశోక్ రెడ్డి,స్టాలిన్, అజ్మీరా రెడ్డి,యువకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన 'వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎగ్జిబిషన్'

క్షేత్రస్థాయిలో ఉపయోగపడేలా వినూత్న ఆవిష్కరణల ప్రదర్శన

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 (నినాదం న్యూస్) : తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసి) ఆధ్వర్యంలో, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డు) తోడ్పాటుతో 'వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎగ్జిబిషన్' పేరిట శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రదర్శన విజయవంతమైంది. ఈ ప్రదర్శనను జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ లాంఛనంగా ప్రారంభించారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో రైతులు, వాటాదారుల ప్రయోజనం కోసం వారి విస్తరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఈ సందర్భంగా డీ.ఏ.ఓ తెలిపారు. గ్రామీణ, అట్టడుగు ఆవిష్కరణల కోసం మార్కెట్‌ను ఏర్పాటు చేయడం. కస్టమర్ ఎంగేజ్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ వంటి వివిధ అంశాలపై దృష్టి సారించడంతో, ఈ ఎగ్జిబిషన్ లబ్ధిదారులకు వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి, వాటిని అవలంభించడానికి ఆస్కారం కల్పించిందని అన్నారు. కాగా, రైతులు, విద్యార్థులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పిఓలు), స్వయం సహాయక బృందాలు, స్థానికులు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, క్షేత్రస్థాయిలో ఉపయుక్తంగా నిలిచే వివిధ వినూత్న ఆవిష్కరణలను తిలకించారు. వాటి పనితీరు గురించి ఆవిష్కర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విప్లవాత్మకమైన గ్రామీణ ఆవిష్కరణలు ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం చక్కటి వేదికగా నిలిచింది. వ్యవసాయం, నీటిపారుదల, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ, గ్రామీణాభివృద్ధి తదితర అంశాలలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు, మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న, తక్కువ-ధర ఆవిష్కరణలను ప్రదర్శించడానికి 30 మంది పల్లె సృజన, ఆవిష్కర్తలు పోటీ పడ్డారు. రైతులు, వ్యవసాయ, అనుబంధ కార్మికులకు శారీరక శ్రమను తగ్గించడం, తక్కువ-ధర, స్థిరమైన పరిష్కారాలు, ఆవిష్కర్తలకు మార్కెటింగ్ సౌలభ్యం, వ్యాపార అవకాశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శన ఆవిష్కర్తలు - లబ్ధిదారుల మధ్య విలువైన సంబంధాలను సులభతరం చేయటమే కాక, రైతులు, స్థానిక సంఘాలు ఎదుర్కొంటున్న రోజువారీ సవాళ్లను పరిష్కరించడానికి, వినూత్న పరిష్కారాలను స్వీకరించి అమలు చేయడంపై చర్చలను ప్రోత్సహించాయి. ఈ కార్యక్రమంలో ఈడీఎం కార్తీక్, టీఎస్ఐసీ పీ.ఆర్ మేనేజర్ బుద్ధవరపు వాణి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి నుండి మరో కొత్త పాలసీ "అమృత్ బాల్"

హైదరాబాద్, ఫిబ్రవరి 17(నినాదం న్యూస్): ఎల్ఐసీ ఆఫ్ఇండియా కొత్త ప్లాన్‌ను నేడు ప్రవేశపెట్టింది. ఎల్ఐసి తమ కొత్త ఉత్పత్తి "అమృతబాల్ (ప్లాన్ 874)"ను శనివారం నుంచి అందుబాటులోకి తెస్తున్నట్లు ఎల్ఐసి ప్రకటించింది. నూతన పాలసీ అమృత్‌బాల్‌ను డా.వివేక్ జోషి, సెక్రటరీ, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎంఓఎఫ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేతుల మీదుగా ముంబైలో ప్రారంభించింది. ఈ ప్లాన్ 17 నుండి అమ్మకానికి అందుబాటులో ఉంటుందని ఎల్ఐసి తెలిపింది. "అమృతబాల్" పాలసీ కోసం ప్రత్యేక గుర్తింపు సంఖ్యగా యుఐఎన్: 512N365V01 ఉంటుందని పేర్కొంది. "అమృత్‌బాల్" పాలసీ వ్యక్తిగత పొదుపు,జీవిత బీమా పథకమనీ, పిల్లల ఉన్నత విద్య , ఇతర అవసరాలను తీర్చడానికి తగిన కార్పస్‌ని కలిగి ఉండేలా ప్రణాళికా బద్ధంగా ప్రత్యేకంగా రూపొందించబడిందనీ ఎల్ఐసి తెలిపింది. పాలసీ కొనుగోలు తేదీ నుండి టర్మ్ ముగిసే వరకు పాలసీ అమలులో ఉన్న ప్రతిపాలసీ సంవత్సరం చివరిలో రూ.80 బేసిక్ మొత్తానికి రూ.80 చొప్పున గ్యారంటీడ్ జోడింపుల ద్వారా కార్పస్‌ను చేర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ పాలసీ కొనుగోలుకు కనీస వయస్సు (30 రోజులు పూర్తయిన శిశువు) నుండి గరిష్టంగా 13 ఏళ్లు (గత పుట్టినరోజు)గా నిర్ణయించారు. పాలసీ మెచ్యూరిటీ సమయం వచ్చేనాటికి పిల్లల కనీస వయస్సు 18 ఏళ్లు (చివరి పుట్టినరోజు) మెచ్యూరిటీలో గరిష్ట 25 ఏళ్లుగా ఉండనుంది. ప్రీమియం చెల్లింపు వ్యవధి 5, 6 లేదా 7 సంవత్సరాలు ఎంచుకొనే అవకాశంఉంది. పరిమిత ప్రీమియం చెల్లింపు కోసం కనీస పాలసీ వ్యవధి పది సంవత్సరాలుగానూ, సింగిల్ ప్రీమియం చెల్లింపు వ్యవధి 5 ఏళ్లుగానూ నిర్ణయించారు. పరిమిత లేదా సింగిల్ ప్రీమియం చెల్లింపు కోసం గరిష్ట పాలసీ వ్యవధి 25 ఏళ్లుగా ఉంది. ఐతే పిఒఎస్‌పి-ఎల్ఐ లేదా సిపిఎస్‌సి-ఎస్పివి ద్వారా పొందే పాలసీలకు 20 ఏళ్లుగా నిర్ణయించారు. కనీస హామీ మొత్తం రూ.2లక్షలుగానూ,గరిష్ఠంగా బేసిక్ సమ్ అష్యూర్డ్ (షరతులకు లోబడి) కోసం పరిమితి ఉండదని ఎల్ఐసి తెలిపింది. మెచ్యూరిటీ తేదీ నాటికి అమలులో ఉన్న పాలసీకి గ్యారంటీడ్ ఆడిషన్స్ కలిపి మెచ్యూరిటీ మొత్తం చెల్లించబడుతుంది. మెచ్యూరిటీ మొత్తాన్ని 5, 10 లేదా 15 సంవత్సరాలలో వాయిదాలలో సెటిల్‌మెంట్ ఎంపికల ద్వారా కూడా పొందవచ్చు. పాలసీ దారు ఒకేప్రీమియం లేదా పరిమిత ప్రీమియం చెల్లింపులో అందుబాటులో ఉన్న రెండు ఎంపికల ప్రకారం "మరణంపై హామీ మొత్తం" ఎంచుకోవడానికి ఒక ఎంపికను ఎంచుకునే అవకాశం కలిగి ఉంటారు. రిస్క్ కవర్ వ్యవధిలో, అమలులో ఉన్న పాలసీదారులకు డెత్ బెనిఫిట్ చెల్లించబడుతుంది. మరణంపై హామీ ఇవ్వబడిన మొత్తానికి, జమ అయిన గ్యారెంటీడ్ ఆడిషన్స్ కలిపి చెల్లిస్తారు.అదనపు ప్రీమియం చెల్లించడం ద్వారా ప్రీమియం మినహాయింపు (అర్హత, షరతులకు లోబడి) బెనిఫిట్ రైడర్ కూడా అందుబాటులో ఉంది.హై బేసిక్ సమ్ అష్యూర్డ్‌తోపాటు ఆన్‌లైన్ సేల్ కింద పూర్తయిన ప్రతిపాదనలకు కూడా రాయితీలు ఉన్నాయి. షరతులకు లోబడి పాలసీ వ్యవధిలో లోన్‌పొందే సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్ ఒక నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ ప్లాన్‌గా ఎల్ఐసి తెలిపింది.ఈపాలసీని తమ ఏజెంట్లు, ఇతర మధ్యవర్తుల ద్వారా ఆఫ్‌లైన్‌లో లేదా ఆన్‌లైన్‌లో నేరుగా గానీ, లేదా తమ వెబ్‌సైట్ www.licindia.in ద్వారా గానీ కొనుగోలు చేయవచ్చునని ఎల్ఐసి తెలిపింది.

ఎర్రచీరలో కళ్లు చెదిరే అందం..

సౌత్ ఇండస్ట్రీలో పాపులర్ హీరోయిన్ ఐశ్వర్య మీనన్. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉండే ముద్దుగుమ్మ.. ఇప్పుడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఎర్రచీరలో మతిపోగొట్టే అందంతో మైమరపిస్తుంది. ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోస్ పై నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు. మోడల్‌గా సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు భాషల్లో నటించింది. సిద్ధార్థ్ నటించిన 'కాదలిల్ సొతప్పనువు ఎలా' తో కోలీవుడ్‌లో నటిగా రంగప్రవేశం చేసింది. సౌత్ ఇండస్ట్రీలో పాపులర్ హీరోయిన్ ఐశ్వర్య మీనన్. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్?గా ఉండే ముద్దుగుమ్మ.. ఇప్పుడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. ఎర్రచీరలో మతిపోగొట్టే అందంతో మైమరపిస్తుంది. ఈ బ్యూటీ పంచుకున్న ఫోటోస్ పై నెటిజన్స్ భిన్నంగా రియాక్ట్ అవుతున్నారు.మోడల్‌గా సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు భాషల్లో నటించింది. సిద్ధార్థ్ నటించిన 'కాదలిల్ సొతప్పనువు ఎలా' తో కోలీవుడ్‌లో నటిగా రంగప్రవేశం చేసింది. గ్లోబల్ సూపర్ స్టార్ మిర్చి శివ సరసన 'తమిళపటం' సెకండ్ పార్ట్ లో నటించి క్రేజ్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ.కేరళలోని చెందమంగళంలో 1995 మే 8న జన్మించిన ఈ బ్యూటీ.. తమిళనాడులోని ఈరోడ్ లో పెరిగింది. ఎస్ఆర్ఎమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఇంజనీరింగ్ పూర్తిచేసింది ఈ ముద్దుగుమ్మ. గ్రాడ్యూయేషన్ పూర్తికాగానే నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది ఐశ్వర్య.తెలుగులో స్పై చిత్రంలో నటించింది టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఈ మూవీతోనే తెలుగు తెరకు పరిచయమైనప్పటికీ ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం రాలేదు. దీంతో మళ్లీ కోలీవుడ్ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయ్యింది ఐశ్వర్య.

నినాదం సినిమా

జోగులాంబ ఆలయాన్ని

అభివృద్ధి చేస్తాం

ఆలయ అభివృద్ధికై సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెల్లడిక్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్న అల్లరోడు

క్లాసిక్ టైటిల్ వైపు కన్నేయాలంటేనే చాలా మంది హీరోలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తుంటారు. కానీ అల్లరి నరేష్ మాత్రం.. అది నాదే.. నాకోసమే అప్పుడు ఆ టైటిల్ పెట్టారేమో అన్నట్లు వాడేస్తుంటారు. తాజాగా మరో క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్నారు అల్లరోడు. అన్నట్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. కామెడీ వైపు అడుగేస్తున్నారీయన. మరి నరేష్‌లో ఈ మార్పుకు కారణమేంటి..? అల్లరి నరేష్‌ను ఇలా చూడ్డం కంటే.. కామెడీ రోల్స్‌లో చూడ్డానికే ఎక్కువగా ఇష్టపడుతుంటారు ఆడియన్స్. ఆయన సీరియస్ రోల్స్ కూడా ఇరగదీస్తారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. ఆల్రెడీ ప్రూవ్ చేసుకున్నారు కూడా.కానీ నరేష్‌లో ఉండే నవ్వుల్ని మాత్రం మిస్ అవ్వకూడదనుకుంటున్నారు ప్రేక్షకులు. అందుకే కొన్నాళ్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. మళ్లీ కామెడీ వైపు అడుగులేస్తున్నారు.. పాత నరేష్‌ను బయటికి తెస్తున్నారు.రెండేళ్ల కింద నాందీతో సీరియస్ టర్న్ తీసుకున్న నరేష్.. తర్వాత మారేడుమిల్లి నియోజకవర్గం, ఉగ్రం లతో వచ్చారు. ఈ మధ్యే నా సామిరంగాలోనూ నవ్విస్తూనే.. ఏడిపించారు నరేష్. ప్రస్తుతం సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు దర్శకత్వంలో బచ్చల మల్లిలో సీరియస్ రోల్ చేస్తున్నారు.తాజాగా అంకం మల్లి దర్శకత్వంలో ఆ ఒక్కటి అడక్కు చేస్తున్నారు నరేష్. దీని టీజర్ విడుదలైందిప్పుడు.పెళ్లి కాన్సెప్ట్‌తో ఆ ఒక్కటి అడక్కు వస్తుంది. టీజర్‌తోనే లో ఎంటర్‌టైన్మెంట్‌కు ఢోకా ఉండదని అర్థమవుతుంది.గతంలోనూ పాత టైటిల్స్ బాగా వాడుకున్నారు నరేష్. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్. బంగారు బుల్లోడు, యముడికి మొగుడు, అహ నా పెళ్లంట లాంటి క్లాసిక్ టైటిల్స్‌తో లు చేసారు నరేష్. ఇప్పుడు వాళ్ల నాన్నగారి ఆ ఒక్కటి అడక్కు టైటిల్ వాడుకుంటున్నారు. మరి ఇదెలా ఉండబోతుందో చూడాలి.

నువ్వు లేవంటే

నమ్మలేకపోతున్నా

ఒకప్పుడు క్రేజీ హీరోయిన్ గా రాణించింది ఛార్మి. 2001లో వచ్చిన నీతోడు కావాలి తో ఛార్మి హీరోయిన్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. ఆ తర్వాత వరుసగా లు చేసినా అంతగా గుర్తింపు రాలేదు. 2004లో వచ్చిన శ్రీ ఆంజనేయం తో ఈ చిన్నది క్రేజ్ సొంతం చేసుకుంది. పేరుకు భక్తి చిత్రమే అయినా.. ఈ లో ఛార్మి అందాలతో రెచ్చిపోయింది. గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. చాలా ల్లో నటించా ఛార్మికి సాలిడ్ హిట్ మాత్రం పడలేదు. 2005లో జ్యోతిలక్ష్మి అనే లో నటించింది. డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ లో వేశ్య పాత్రలో నటించింది ఛార్మి. ఇక ఇప్పుడు ఈ చిన్నది నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. పూరిజగన్నాథ్ తో కలిసి ఆమె కొన్ని లను నిర్మించింది.ప్రస్తుతం పూరిజగన్నాథ్ దర్శకత్వంలో డబుల్ ఇస్మార్ట్ శంకర్ ను నిర్మిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఛార్మి ఓ ఎమోషనల్ పోస్ట్ ను షేర్ చేసింది. ప్రముఖ ఫోటోగ్రాఫర్ సెంథిల్ సతీమణి రూహి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె నిన్న మధ్యాహ్నం కన్నుమూశారు. సెంథిల్ సతీమణి మరణ వార్త విని సినీ లోకం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.చాలా మంది సినీ సెలబ్రెటీలు ఆమె మృతికి సంతాపం తెలిపారు. చాలా మంది సెలబ్రెటీలకు రూహి యోగా నేర్పించారు. దాంతో ఆమెకు ఇండస్ట్రీలో చాలా మంది స్నేహితులయ్యారు. వారిలో ఛార్మి ఒకరు. ఇక ఇప్పుడు రూహి మరణ వార్త విని ఛార్మి ఎమోషనల్ అయ్యారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను షేర్ చేశారు." నీ గురించి ఇలా నేను పోస్ట్ చేస్తానని ఎప్పుడూ అనుకోలేదు.. మై డియర్ రూహి.. నేను ఇప్పటికీ షాక్ లోనే ఉన్నాను.. నాకు మాటలు కూడా రావడం లేదు.. నీ గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు కావాలని కోరుకుంటున్నాను.. మనం చివరగా కూడా ఎంతో సరదాగా, నవ్వుతూ ఎన్నో కబుర్లు చెప్పుకున్నాం.. మనది 18 ఏళ్ల బంధం.. ఇక నిన్ను ఎప్పటికీ మిస్ అవుతాను.. నీ ఆత్మకు శాంతి కలగాలి" అంటూ ఎమోషనల్ అయ్యారు ఛార్మి.

19 ఏళ్లకే 'దంగల్' నటి కన్నుమూత

సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. అమీర్ ఖాన్ హిట్ సినిమా 'దంగల్'లో చిన్నారి బబితా ఫోగట్ పాత్ర పోషించిన బాల నటి సుహానీ భట్నాగర్ తాజాగా కన్ను మూశారు. ఈ వార్త సినీ పరిశ్రమలోని అందరినీ కలచివేసింది. సుహాని కేవలం 19 ఏళ్లకే ఈ ప్రపంచానికి వీడ్కోలు పలికింది. సుహాని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని, ఆ అనారోగ్యం కారణంగా సుహాని శనివారం మరణించారని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. దంగల్ సినిమాలో బబితా ఫోగట్ పాత్రతో సుహానీ భట్నాగర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ పరిస్థితుల్లో సుహాని మృతి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. 19 ఏళ్లకే సుహాని కన్నుమూసిందంటే అభిమానులు నమ్మలేకపోతున్నారు. ఇక అందుతున్న సమాచారం మేరకు సుహాని మరణానికి కారణం ఆమె శరీరం మొత్తం నీరు పట్టడం అని అంటున్నారు. కొంత కాలం క్రితం సుహానీకి యాక్సిడెంట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఆమె కాలు ఫ్రాక్చర్ అయింది. అదే సమయంలో, చికిత్స కోసం తీసుకున్న మందులకి సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయని తెలుస్తోంది. వాటి కారణంగా ఆమె శరీరంలో నీరు పేరుకుపోవడం మొదలైంది. ఇక ఆ కారణంగా ఆమె చాలా కాలం నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అలా చికిత్స పొందుతూ ఆమె ఈరోజు మరణించింది. ఇక ఈ రోజు సుహాని అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం. సుహాని చిన్న వయసులోనే పెద్ద పేరు సంపాదించింది. అమీర్ ఖాన్ బ్లాక్ బస్టర్ చిత్రం 'దంగల్' (2016)లో బబితా ఫోగట్ పాత్రను పోషించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. సినిమాలో ఆమె నటనకు ప్రశంసలు అందాయి. ఇదే కాక ఆమె అనేక టెలివిజన్ వాణిజ్య ప్రకటనలలో కూడా కనిపించింది. అయితే 'దంగల్' తర్వాత చాలా సినిమాల నుంచి ఆఫర్లు వచ్చినా నటనకు విరామం ఇవ్వాలని సుహాని నిర్ణయించుకుంది. ఆమె చదువుపై దృష్టి పెట్టాలనుకుంది. చాలా ఇంటర్వ్యూలలో, సుహాని తన చదువు పూర్తి చేసిన తర్వాత, తాను తిరిగి సినిమా పరిశ్రమకు రావాలని అనుకున్నట్లు చెప్పింది. కానీ అది తీరని కోరికగానే మిగిలిపోయింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741